


visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గురువారం | 5 సెప్టెంబర్ 2024 | విజయవాడ




సంపుటి 17 | సంచిక 276
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం శుద్ధ విదియ ఉ.7.50, హస్త పూర్తి, వర్జ్యం మ.2.35 నుంచి 4.21 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.54 నుంచి 10.42 వరకు, తిరిగి మ.2.44 నుంచి 3.32 వరకు

## భారత్-బ్రూనై మధ్య
# నేరుగా విమానాలు

- చెన్నై నుంచి బ్రూనైకి విమానాలు • ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి తెస్తాం • భారత హైకమిషన్ కొత్త కార్యాలయ ప్రాంగణాన్ని ప్రారంభించిన మోడీ • ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక బంధానికి 40 ఏళ్లు

భారత్, బ్రూనై మధ్య నేరుగా విమాన సర్వీసులను త్వరలోనే ప్రారంభిస్తామని ప్రధాని మోడీ ప్రకటించారు. బ్రూనై పర్యటన సందర్భంగా ఆ దేశ సుల్తాన్ హాజీ హసనల్ బోల్కియాతో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ భేటీ అయ్యారు. రక్షణ, వాణిజ్యం, ప్రాంతీయ సహకారం వంటి ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ కీలక ప్రకటన చేశారు. త్వరలో ఇరు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

వివరాలు-6లో



## వరద బాధితులకు
# ప్రభుత్వం అండ

- చివరి మైలు వరకు, వ్యక్తి వరకు ఆహారం అందించేందుకు కృషి • సురక్షిత తాగునీరు సరఫరాపై ప్రత్యేకంగా దృష్టి • అంటువ్యాధుల ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటాం • పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ అత్యంత కీలకం • బాధితులకు సాయమందించేందుకు స్ఫూర్తితో ముందుకు కదలాలి • నష్టంపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందించి, సాయం కోరుతాం • మీడియాతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



2 లో



5 లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు

- 202 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ • 81 పాయింట్లు క్షీణించి 25,198 పాయింట్ల వద్ద ముగిసిన నిఫ్టీ • నష్టాల్లో ముగిసిన బ్యాంకింగ్, ఐటీ స్టాక్స్

## నిర్వహణకు నిధులు కూడా విడుదల చేయని ఘనుడు



2 లో

- ఆయన పదవిలో ఉండగానే పలు ప్రాజెక్ట్‌ల్లో ప్రమాదాలు • ప్రకాశం బ్యారేజ్ గేట్లు విరగడంపై అనుమానాలు • సమగ్ర దర్యాప్తు చేయాలని చంద్రబాబుకు వినతి • దోషులను గుర్తిస్తే కఠినంగా శిక్షించాలని డిమాండ్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## బుడమేరు గండి పూడ్చే పనులు
# డ్రోన్‌తో లోకేష్ పర్యవేక్షణ

పనుల గురించి సీఎం చంద్రబాబుకు వివరించిన మంత్రి లోకేష్



7 లో

బుడమేరు గండి పూడ్చే పనులను డ్రోన్ లైవ్ ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షిస్తున్నారు మంత్రి నారా లోకేష్.. క్షేత్రస్థాయిలో ఉన్న మంత్రి నిమ్మల రామానాయుడుతో సమన్వయం చేసుకుంటూ పనులు వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టారు.. వివిధ శాఖల సమన్వయంతో అవసరమైన యంత్రాలు, సామాగ్రిని అక్కడి పంపిస్తున్నారు లోకేష్. ఇక, బుడమేరు దగ్గర జరుగుతున్న పనులను పర్యవేక్షించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. సీఎంకు డ్రోన్ లైవ్ వీడియో చూపిస్తూ పనులు జరుగుతున్న తీరు, వేగవంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను వివరించారు.



ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా కురుస్తున్న భారీ వర్షాలతో వరదలు ముంచెత్తుతున్నాయి. ముఖ్యంగా వరదల ధాటికి విజయవాడ నగరం గజ గజ వణికిపోయింది. లోతట్టు ప్రాంతాలు మొత్తం నీటితో నిండిపోవడంతో అధికారులు పడవ సహాయంతో బాధితులకు సాయం చేస్తున్నారు.

## వరద బాధితులకు పవన్
# రూ.6 కోట్ల విరాళం

- తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఇస్తున్నట్లు చెప్పిన పవన్ • ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.1 కోటి ప్రకటించిన ఏపీ డిప్యూటీ సీఎం • 400 పంచాయతీలకు ఒక్కో పంచాయతీకి రూ.1 లక్ష చొప్పున విరాళం

ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మరోసారి తన దాన గుణాన్ని చాటుకున్నారు.. ఇప్పటికే వరద బాదితుల కోసం కోటి విరాళం ప్రకటించిన ఆయన తాజాగా మరో అయిదు కోట్లు విరాళం ఇస్తునట్లు చెప్పారు.. ఈ వానలు, వరదలు ఎపిలో మొత్తం నాలుగు వందల గ్రామాలు దెబ్బతిన్నాయి, ఆయా గ్రామాలును ఆదుకోవాలసిన బాధ్యత తనపై ఉందని నేడు విజయవాడలో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు




2 లో

## అంతా ఇంతే!




ఏపీలోనూ జెసీబీలు, బుల్డోజర్లు తెచ్చేసినట్టేనా సార్

## సీఎం సహాయ నిధికి విరాళాలు

వరద ప్రభావిత ప్రజలను ఆదుకునేందుకు మానవతా దృూఎక్పథంతో విరివిగా విరాళాలు అందించాలని సీఎం చంద్రబాబునాయుడు పిలువు మేరకు ఎంతోమంది వ్యక్తులు, సంస్థలు విరాళాలు అందించేందుకు ముందుకు వస్తున్నారు.



2 లో



నేటి దినపత్రిక సూర్య చైర్మన్ నూకారపు సూర్యప్రకాశ రావు జన్మదినం సందర్భంగా హైదరాబాద్ కేంద్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు జరుపుకుంటున్న ఎడిటోరియల్, సెంట్రల్ డెస్క్, జిల్లాల ప్రధాన ప్రతినిధులు, మార్కెటింగ్, ప్రింటింగ్ సిబ్బంది తదితరులు.

## వరద బాధితులను
# ఆదుకుంటాం



6 లో

వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర గృాఎహ నిర్మాణ సమాచారశాఖ మంత్రి కొలుసు పార్ధసారథి హామీ ఇచ్చారు. మంత్రి బుధవారం తాడిగడప మున్సిపాలిటీలో యనమలకుదురు, పెనమలూరు మండలం కరకట్టపై పెదపులిపాక శ్రీనగర్ కాలనీ ప్రాంతాల్లో పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ నాయకులతో కలిసి పర్యటించి మంత్రి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## జమ్ము కశ్మీర్‌లో రాహుల్ గాంధీ
# ఎన్నికల ప్రచారం

- ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ముకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు • రాంబన్, అనంతనాగ్ జిల్లాల్లో రెండు మెగా ర్యాలీలు • సెప్టెంబర్ 18న జరగనున్న తొలి దశ ఎన్నికలు • రాహుల్‌తో పాటు ఖర్గే, ప్రియాంక ప్రచారం

జమ్ము కశ్మీర్ ఎన్నికల కోసం కాంగ్రెస్ ఎంపీ రాహుల్ రంగంలోకి దిగారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ముకశ్మీర్ లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం అన్ని పార్టీలు ప్రణాళికలు రచిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్నిప్రారంభించారు.



6 లో

పుస్తకం హస్తభూషణమే కాదు మస్తిష్క వికాస సాధనం కూడా అని మనకు తెలుసు. పుస్తక పఠనం ఓ చక్కని అలవాటు. జ్ఞాన భాండాగారంగా పూజించబడే పుస్తకాలను సరస్వతి రూపాలుగా కొలుస్తాం. పుస్తకం విశ్వాన్ని పరిచయం చేస్తుంది, వింతలు విడ్డూరాలను విప్పి చూపుతుంది. పుస్తకం మానవాళి మేధోశక్తిని పోషిస్తుంది. పుస్తకం అక్షరాల కుప్ప కాదు, జ్ఞాన జ్యోతిని వెలిగించే ఇంధనం. పుస్తకం మనో నేస్తం, సమాజోద్ధరణకు ఊతం. ప్రపంచాన్ని పరిచయం చేస్తూ, నూతన ఆవిష్కరణాగ్నికి ఆజ్యం పోసేది పుస్తక పఠనమే. లోక రీతులు, శాస్త్ర ప్రగతులు, సాంకేతిక జిలుగులు, అజ్ఞానాన్ని పారద్రోలే మహోజ్వల వెలుగులను నింపగల మహాశక్తివంతమైన సాధనం పుస్తకమే కదా. జ్ఞాన లోతులను పరిచయం చేస్తూ, ప్రపంచ సమస్యలకు సరైన సమాధానం ఇవ్వగల మోధో నిధి పుస్తకమే. పుస్తక ప్రాధాన్యతను గుర్తించి

## లుక్ కల్చర్ కాదు బుక్ కల్చర్ రావాలి..!

పుస్తక పఠనానికి జీవనశైలిలో సింహభాగం కేటాయించాడాన్ని ప్రోత్సహించే కృషిలో భాగంగా ప్రతి ఏట 06 సెప్టెంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "జాతీయ పుస్తక పఠన దినోత్సవం (నేషనల్ రీడ్ ఏ బుక్ డే)" పాటించుట జరుగుతోంది. గ్రంథాలయాల సందర్శన, వ్యక్తిగత గ్రంథాలయాన్ని నిర్మించుకోవడం, పుస్తక పఠన స్వచ్ఛంద సంఘాలను ఏర్పాటు చేసుకోవడం, విలక్షణ పుస్తకాల సేకరణ చేసే అభిరుచిని కలిగి ఉండడం, స్నేహితులు పుస్తకాలను మార్చుకుంటూ చదువు కోవడం, పుస్తక పఠన ప్రాధాన్యతలను వివరించడం, పుస్తక పఠన పోటీల నిర్వహణ, పాఠశాలల్లో పుస్తక పఠనాన్ని ఆదరిం చడం, పుస్తకాన్ని జీవితకాల నేస్తంగా భద్రపరుచుకోవడం, గ్రంథాలయాలను సందర్శించడం లాంటి అంశాలను జాతీయ పుస్తక పఠన దిన వేదికల్లో విద్యార్థుల ముందు చర్చించాలి. 1990లో హెూవర్డ్ బెర్గ్ రికార్డు స్థాయిలో నిమిషానికి 25,000 పదాలు చదవడంతో అత్యంత వేగంగా చదివిన వ్యక్తిగా గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్లో చోటు దక్కించుకున్నారు. సాధారణ పాఠకులు నిమిషానికి 300 వరకు పదాలు చదువగలుగుతారు. 'అన్నీ జోన్స్' అనబడే పాఠకురాలు 'హారీ పోట్టర్' పుస్తకాన్ని నిమిషానికి 4,200 పదాల వేగంతో 47 నిమిషాల్లో చదివి ప్రపంచ పఠన బహుమతిని గెలుచుకున్నారు. మన పిల్లలు ఘన కార్యం చేసినపుడు ఓ మంచి పుస్తకాన్ని బహుమతిగా ఇవ్వడాన్న తల్లితండ్రులు పాటించాలి. పుస్తక పఠనాభిరుచితో మోధో వ్యాయామం జరిగి చురుకుగా తయారవుతారు. వాడవాడలా పుస్తక క్లబ్బు ఏర్పాటు చేయాలి. పుస్తకాలు అపూర్వ వినోద, విజ్ఞాన కోవెలలుగా భావించబడాలి.

పుస్తకాన్ని పది మందికి అందుబాటులో ఉంచుట ద్వారా విజ్ఞాన వితరణకు దోహదపడిన వారమవుతాం. జ్ఞాపకశక్తిని పెంపొందించుట, ఏకాగ్రతను సాధించుట, మానసిక ఒత్తిడిని కలిగించుట, కాస యంత్రంగా పని చేయుట లాంటి ఇతర ప్రయోజనాలు పుస్తక పఠనంతో కలుగుతాయి. పుస్తక పఠనంతో జీవన సంక్లిష్టతలను అధిగమించడం, మేధావిగా రాణించడం, సృజనను పెంపొందించడం, జ్ఞాపకశక్తిని పెంచడం, అనుమానాలను/అజ్ఞానాన్ని తరిమేయడం, పదకోశాలను పెంచుకోవడం, జీవన లక్ష్యాలను అధిగమించడం, జీవనోపాధిని పొందడం, కుటుంబ సభ్యులను విద్యావంతులుగా మార్చడం, సహానుభూతిని పోషించడం, నిద్ర సమస్యలు తొలగడం, వినోద విందులు చేసుకోవడం, విద్యావంతుడిగా గుర్తింపు పొందడం, మెదడు చురుకుదనం పెరగడం, ప్రేరణ కలిగించడం, నైపుణ్యాలను పొందడం, పలు ప్రశ్నలకు సమాధానాలు లభించడం, మంచి స్నేహితులను పొందగలగడం లాంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. నేటి నానో, డిజిటల్ విప్లవ యుగంలో పుస్తక పఠనాభిరుచి పలుచబడుతోంది. చదవడం మానేసి టివి/గూగుల్ సైట్స్ చూసే కల్చర్ను అలవర్చుకుంటున్నాం. బుక్ కల్చర్ను నిర్లక్ష్యం చేస్తూ లుక్ కల్చర్కు అలవాటు పడుతున్నాం. గూగులమ్మ కన్న పుస్తక సరస్వతే మిన్న అని విద్యార్థులకు వివరిద్దాం. జ్ఞాన సంపదను తరతరాలకు అందజేస్తున్న పుస్తకాలు మనకు అపూర్వ ఆస్తులుగా నిలవాలి. పుస్తకాన్ని నమ్మిన వారు పుణీతులైనారు. అక్షరాలు కొలువైన పుస్తకాలను సమాజ ప్రగతి రథాలుగా మార్చుకోవాలి. ప్రపంచ మానవాళిని అక్షరాస్యులుగా, విద్యావంతులుగా మార్చగలిగే నిశ్శబ్ద శక్తిరూపం పుస్తకమే అని గమనించి పుస్తక పఠనాన్ని మహత్తర మహాయజ్ఞంగా కొనసాగిద్దాం.

# ఆపత్కాలంలో ఆపద్బాంధవుడు!

- తుఫాను సృష్టించిన బీభత్సం మాటలకందనిది
- గత 50 ఏళ్లలో ఎన్నడూలేనంత వరద
- గుంటూరు, ఏలూరు, విజయవాడలు జల మయం
- ఆపన్న హస్తం అందించేందుకు క్షేత్ర స్థాయిలో బాబు పర్యటన
- నేను వున్నాను అధైర్య పడకండి అంటూ సిఎం భరోసా
- కలెక్టరేట్ నే సెక్రటేరియట్ గా చేసుకున్నా వరుస సమీక్షలు
- నష్ట నివారణ చర్యలు దిశగా అధికారులకు ఆదేశాలు

నీరుకొండ ప్రసాద్
9849625610

బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాను సృష్టించిన బీభత్సం మాటలకందనిది. కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలు జల ప్రళయం బారిన పడి విజయవాడ, గుంటూరు, ఏలూరు నగరాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఏక దాటిగా కురిసిన మూడురోజులు గా కుండ పోత వానలు కురిసి సామర్థ్యానికి మించి వరద రావడంతో బుడమేరు పొంగి విజయవాడను ముంచేసింది.గత 50 ఏళ్లలో ఎన్నడూ రానంత వరద రావడంతో విజయవాడ జల మయం అయి జనజీవనం స్తంభించింది. ఇళ్ళు,రోడ్ల పై 7 అడుగులు మేర నీరు నిలిచింది. భారీ వర్షాలకు నదులు, వాగులు, వంకలు, చెరువులు ఏకమయ్యాయి. జన జీవనం స్తంభించింది. రోడ్లకు, కాల్వలకు, చెరువులకు గండ్లు పడ్డాయి. హైవేలపైకి వరద నీరు ఉప్పొంగడంతో రవాణా నిలిచిపోయింది. రైళ్లు, బస్సులు, విమానాలు రద్దయ్యాయి. లక్షల ఎకరాల్లో పంటలు నీటి పాలయ్యాయి. ముఖ్యంగా విజయవాడ ప్రజానీకం బాధలు ఎంత చెప్పినా తక్కువే. నేపధ్యంలో ఆపన్నులకు ఆపన్న హస్తం అందించేందుకు క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టి భాధితులను ఆదుకోవడంకోసం తనదైన శైలిలో కంటి మీద కునుకు లేకుండా వరద ప్రాంతాల్లో పర్యటించి నేను వున్నాను అధైర్య పడకండి ఆదుకొంటాను అంటూ భరోసా ఇచ్చారు.కలెక్టరేట్ను తన కార్యాలయంగా మారుచుకుని రెండు రోజులుగా రాత్రి,పగలు వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ, బాధితులను ప్రత్యక్షంగా కలుసుకుని ధైర్యం చెబుతూ మధ్యలో విరామంలో సమీక్షలు నిర్వహిస్తూ అలుపెరగకుండా సీయం చంద్రబాబు శ్రమిస్తున్నారు.మంత్రులందరూ విజయవాడ వరద బాధితులను పరామరిస్తూ సాయం చేస్తున్నారు.

విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో బాధితుల్లో ఆత్మస్థైర్యం నింపి వారికి అందిస్తున్న సహాయక చర్యలు పరిశీలించేందుకు అర్ధరాత్రి ముఖ్యమంత్రి స్వయంగా బాధితుల వద్దకు వెళ్లారు. నిజానికి, సెక్యూరిటీ కారణాల రీత్యా వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించవద్దని చంద్రబాబుకు నిఘా వర్గాలు సూచించాయి. అయినా, ప్రజలు ఇబ్బంది పడుతుంటే వారి దగ్గరకు వెళ్లకుండా ఎలా ఉంటామని సీయం చంద్రబాబు అన్నారు.ఆయన ఆదివారం రాత్రి అంతా, సోమవారం తెల్లవారుజాము వరకూ ఆయన విజయవాడ నగరం, చుట్టుపక్కల వరద ప్రాంతాల్లో పర్యటించి, రెండు గంటలు మాత్రం విశ్రాంతి తీసుకొన్న తర్వాత వెంటనే సోమవారం ఉదయం ఆరు గంటలకె ఆయన లేచి తయారై కలెక్టరేట్లో సమీక్షలు ప్రారంభించారు. తిరిగి 11 గంటలకు బయలుదేరి విజయవాడ నగరంలోని ముంపు ప్రాంతాలకు వెళ్ళి బాధితులకు అందుతున్న సాయాన్ని అడిగి తెలుసు కొంటు వారిని పరామర్శించారు.

ఆపత్కాలంలో ఆదుకొన్న వారే నాయకుడు. ప్రజల కష్టాలను అర్ధం చేసుకొని తన కష్టాలుగా భావించేవారే పాలకులు.బాధితులకు సరైన న్యాయం చేసి ప్రయోజనకరమైన సాయం అందించే వారే అసలైన నాయకుడు. వరద భాధితులను ఆదుకోవడానికి సెక్రటేరియట్ లో కూర్చొని అయినా సహాయక చర్యల పై అధికారులకు ఆదేశాలు జారీ చెయ్యవచ్చు.సమీక్షలు జరప వచ్చు,నష్ట పరిహారం భారీగా ప్రకటించవచ్చు,అన్నీ సర్దుకొన్నాక మొక్కుబడిగా పరామర్శించి ఆదుకొంటాను అధైర్య పడకండని హామీలు ఇవ్వచ్చు.కానీ తానే స్వయంగా రంగంలోకి దిగి ఏడు అడుగుల నీళ్ల లో అర్ధరాత్రి బోటు పై.పోక్లైనర్ బకెట్ లో నిలబడి 75 ఏళ్ల వయస్సు లో భాధితులను పరామర్శించి వారికి ఆహార పొట్లాలు అందించి ఆదుకొంటాను ,అధైర్య పడకండని ముఖ్యమంత్రి చంద్రబాబు భాధితులకు భరోసా ఇవ్వడం అసాధారణం.ఇలా గతంలోఇలా జరిగిన దాఖలాలు వున్నాయా? విపత్తులు విరుచు పడ్డప్పుడు ఏ ముఖ్యమంత్రి అన్నా ఇలా ప్రజల్లో వుండి సాయం అందించిన పరిస్తితి వుందా?. గత ఐదేళ్ళ ప్రభుత్వంలో అది జరిగిందా ? బుడమేరు సృష్టించిన విలయం విజయవాడలో విషాదం మిగిలిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర మంత్రివర్గ సహచరులు ఆగమేఘాల మీద స్పందించారు. సీయం తానే స్వయంగా వరదలకు తీవ్రంగా ప్రభావితమైన ప్రాంతాలను బోటులో తిరిగి బాధితులతో మాట్లాడారు. అధికారులకు, మంత్రులకు బాధ్యతలు అప్పజెప్పారు. వారిని నేరుగా రంగంలోకి దించారు. ప్రజలకు పాలు, ఆహారం, తాగునీరు, కొవ్వొత్తులు, టార్చు,బట్టలు అన్నీ వెంటనే అందించాలని అధికారులను ఆదేశించారు. ఖర్చు ఎంతైనా సరే వెనుకాడవద్దని, సాయం అందించడంలో ప్రతి రెండు గంటలకు మార్పు కనిపించాలన్నారు. అక్షయ పాత్ర నుంచి, ఇతర ఏజెన్సీల నుంచి సరఫరా చేయగలిగిన ఆహారం తెప్పించాలన్నారు. అధికారులు, మంత్రులకు ఎవరి బాధ్యతలు వారికి అప్పగించి. బాధితులందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు పాట్లు వర్ణించలేనివి.భాధితులకు బాసటగా నిలిచేందుకు సీయం చంద్రబాబు అహోరాత్రులు అలుపెరుగకుండా శ్రమిస్తున్నారు.కానీ మానవత్వం చూపించి ఆపత్కాలంలో ఆడుకోవాల్సిన పనికిమాలిన పార్టీ నాయకుడు శవాల మీద పేలాలు ఏరుకొనే దౌర్భాగ్య రాజకీయాలకు పాల్పడుతూ వికృత మనస్తత్వంతో విషం చిమ్ముతున్నాడు.విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులను పరామర్శించిన జగన్ రెడ్డి. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు వరద ముంపుపై ముందస్తు హెచ్చరికలు చేయలేదని, కరకట్టమీద ఉన్న చంద్రబాబు నివాసం ముంపునకు గురికాకుండా ఉండేందుకు బుడమేరు వరదకు కారకులయ్యారని ఆరోపించారు. ప్రకాశం బ్యారేజీ గేట్లను ముందస్తుగా ఎత్తివేసి వరదను వదిలేసి ఉంటే విజయవాడకు వరద ముప్పువాటిల్లేది కాదని,చంద్రబాబు ఇల్లు కాపాడుకోవడానికి బుడమేరు గేట్లు ఎత్తి విజయవాడ మీదకు వదిలారని మాట్లాడారు.అసలు బుడమేరుకు గేట్లు లేవని తెలియని అజ్ఞాని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యాడు. జగన్ కేవలం 40 నిమిషాల్లోనే వరద ప్రాంతాల్లోమొక్కుబడి పర్యటనచేసి మమ అనిపించి బురద రాజకీయం చేశారు. ప్రభుత్వం వరద బాధితులకు సహాయం అందించడం లేదని ఆరోపించారు.జగన్ రెడ్డి ప్రభుత్వం,చంద్రబాబు పై ఆరోపణలు చేసి రాజకీయం జుర్రుకోవడానికి వచ్చాడు తప్ప వరద భాధితులను పరామర్శించడానికి రాలేదు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వరదలు వచ్చినపుడు పరామర్శకు వెళ్ళి ఎక్కడా చెప్పు కూడా ఇడవని పెద్దమనిషి ఇప్పుడు విజయవాడలో బాధితులను పరామర్శించడానికి గతి లేక నడుము లోతు నీళ్ళలో దిగాడు.

ఎక్కడ ఏ విపత్తు సంభవించినా 1996 లో హరికేన్ పెనుతుఫాను కానీ ఉత్తరాఖండ్ వరద భాధితులను ఆదుకోవడం లో,ఒరిస్సా తుఫాను,హూద్ హూద్ తుఫాను, కర్నూలు వరదలు,తిత్లి తుపాను అయినా,అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో అయినా నేనున్నాను అంటూ భాధితులను ఆదుకొనేందుకు అగమెగాల స్పందించడం,ఆపత్కాలంలో ఆదుకోవడంలో చంద్రబాబును మించిన నాయకుడు లేదు.వాతావరణం సహకరించక పోయినా విపత్తు కన్నా వేగంగా స్పందించడం ఆయన తత్వం.భాధితులకు ఒక భరోసా నింపేందుకు,వారి కష్టాలు స్వయంగా చూసి సాయం అందించి అండగా



నిలిచేందుకు ముందు వుంటారు చంద్రబాబు.2014 లో హుదూద్ తుఫాన్ సృష్టించిన విలయానికి విశాఖ నగరం విలవిలలాడింది. సమస్త వ్యవస్థలు నేలమట్టం అయ్యాయి.వేల ఎకరాల్లో పంటలు నాశనం అయ్యాయి.హుదూద్ తుఫాన్ తీరం దాటి,దాటక ముందే వాతావరణం సహకరించకపోయినా,రహదారులు సరిగ్గా లేకపోయినా ఇప్పుడు వెళ్ళడం కష్టం అని,అధికారులు భద్రతా సిబ్బంది వారించినా వినకుండా తుఫాను మధ్యలోనే తుఫాను కన్నా వేగంగా స్పందించి తెల్లవారిపాటికి విశాఖ వీధుల్లో జనం మధ్య నిలిచారు. బస్సు లో పడుకొని చంద్రబాబు అర్ధరాత్రి వరకు ఒక యంత్రం లా 10 రోజులు పాటు శ్రమించి కకావికల మైన విశాఖను నిరంతరం శ్రమించి నగరాన్ని మామూలు స్థితికి తెచ్చారు.

గత అయిదేళ్లు జగన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు విపత్తులు విరుచుకు పడి ప్రజలు ఎంత నష్టపోయినా,రైతులు పంటలు నీట మునిగి రోధిస్తున్నా తాడేపల్లి ప్యాలెస్ నుంచి తల బయటపెట్టలేదు. అంతా సర్దుకున్నాక, బురద ఎండిపోయి రోడ్లు శుభ్రమయ్యాక, జనజీవనం కాస్తమెరుగైన తర్వాత పరామర్శకు వెళ్లారు .అప్పుడు కూడా పరదాలు కట్టుకోవడం.భాధితులను దగ్గరకు రానివ్వకుండా ముందుగా సెలక్టు చేసిన బాధితులతో ప్రభుత్వం తమను బాగా ఆదుకొన్నట్లు చెప్పించేవారు. వర్షాలకు దెబ్బ తిన్న పంటలను పొలంలోకి వెళ్లి పరిశీలించిన పరిస్తితి కూడా లేదు.చేతికొచ్చిన పంటలు నేలపాలు అయి సర్వం కోల్పోయిన రైతులు దిక్కుతోచని స్తితి లో వుంటే ముఖ్యమంత్రి జగన్ మొక్కుబడి గా ఏరియల్ సర్వే చేసి మొక్కు తీర్చుకొన్నారు. 2023 లో తుఫాను కి నష్టపోయిన రైతులను పరామర్శించడానికి వెళ్ళి ఒక చక్రవర్తి లాగా నీరున్న పొలంలోకి దిగి పంటలను పరిశీలించకుండా నష్టాన్ని హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు . నేలపై కాలు మోపకుండా , కనీసం పొలం గట్టు కైనా వెళ్లకుండా జాతీయ రహదారి పై నుంచే పంట నష్టాన్ని పరిశీలించడానికి వీలుగా ప్రత్యేక టెంట్లు,వేదికలు ఏర్పాటు చేయించారు. రైతుల మొర ఆలకించిందీ లేదు.తుఫాను బాధిత రైతులను పరామర్శించడానికి వచ్చిన జగన్ హెలిప్యాడ్లో రెడ్కార్పెట్తో స్వాగతం పలికించుకొన్నారు.ఒక పక్కన రైతుల కష్టం నీళ్ళలో కుళ్లిపోతుంటే జగన్ రెడ్డి కి రెడ్ కార్పెట్ అవసరం అయింది నడవడానికి. అంతేకాదు అంతకు ముందు 2021 నవంబరు 21న అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి ఊళ్లకు ఊళ్లే తుడిచిపెట్టుకుపోయాయి. భారీగా ప్రాణనష్టం జరిగింది. అప్పుడు కూడా సీఎంగా జగన్ రెడ్డి మొక్కుబడి పరామర్శలు చేశారు.ఇప్పుడు వరదలతో రాష్ట్రం అతలాకుతలమైపోతుంటే జగన్ రెడ్డి అడ్రస్ ఎక్కడా కనిపించలేదు. జగన్ రోత మీడియా మాత్రం వికృతంగా విషపు రాతలు రాస్తుంది. ఒక వైపు బుడమేరు తాకిడికి విజయవాడ నగరంలో అనేక కాలనీలు నీటమునగగా చంద్రబాబు ఇల్లు మునిగిందని,అమరావతిమునిగిందని ఫేక్ ప్రచారం చేస్తుంది.వరద బాధితుల మధ్య నిలబడి ముఖ్యమంత్రే స్వయంగా ఆదుకొనేందుకు నానా అవస్థలు పడుతుంటే దానిని కూడా రాజకీయం చేసి బతకాలనుకోవడం వైసీపీ గతిమాలిన రాజకీయాలకు నిదర్శనం.రోత పేపర్ ఎన్ని రోత రాతలు రాసినా ఆపద సమయంలోఅండగా నిలబడింది ఎవరో ప్రజలు గ్రహించలేనంత అమాయకులు మాత్రం కాదు.ప్రజలు బండకేసి బాదిన మీకు బుద్ది రాకపోవడం అది మీ కర్మ.

# బీసీలు ఓట్లు ఎందుకెయ్యాలి?

- జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు
- తమ ప్రయోజనాలను కాపాడే పార్టీకే ఓటు
- రాష్ట్ర రాజకీయాలపై తీవ్ర ప్రభావం
- రాజ్యాంగ రచన కాలం నుంచి బీసీలకు అన్యాయమే
- సామాజిక న్యాయాన్ని నిర్మిస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది
- బీసీల పట్ల బిజెపీ వ్యవహరించవలసిన తీరేనా ఇది ?

అశోక్ యాదవ్ పంచిక
80 7476 5350

ప్రస్తుతం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సమస్యను ఎదుర్కొంటుంది. ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాలపై తీవ్ర ప్రభావమే చూపుతాయి. ఈ కీలక సమయంలో రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు తమ ప్రయోజనాలను కాపాడే పార్టీకే ఓటు వేయవలసింది ఉంటుంది.

అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తీరు చూస్తే%ఔ%. రాజ్యాంగ రచన కాలం నుంచి కాంగ్రెస్ బీసీలకు అన్యాయమే చేసింది. 389 రాజ్యాంగ పరిషత్ సభ్యుల్లో అత్యధికులు కాంగ్రెస్ వారే. దేశంలో , ఉమ్మడి రాష్ట్రంలో అత్యధికంగా పరిపాలన కొనసాగించింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది. కాబట్టి రాజ్యాంగం లో, దేశంలో, రాష్ట్రంలో బీసీలకు జరిగిన అన్యాయానికి ఆ పార్టీ పూర్తి బాధ్యత వహించాలి.

బీసీల ప్రయోజనాల కోసం మొరార్జీ దేశాయ్ ప్రధానిగా ఉండగా బీపీ మండల్ కమిషన్ ను ఏర్పాటు చేయగా, ఆ కమిషన్ 1980 లో తన నివేదికను ఇందిరాగాంధీ ప్రధానిగా ఉండగా సమర్పించింది. దానిని ఆమెగాని , ఆమె అనంతరం పదవిలోకి వచ్చిన రాజీవ్ గాంధీ గాని ఆ నివేదికను పట్టించుకోలేదు. పది సంవత్సరాలు మూల పడి ఉన్న ఈ నివేదికను వీపీ సింగ్ ప్రధానిగా వచ్చాక మాత్రమే వెలికి తీశారు. బీసీలకు విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల కల్పనకు నాంది పలికారు. అలాగే మొరార్జీ దేశాయ్ ప్రధానిగా ఉన్న సమయంలో ద్వంద సభ్యత్వం పేరిట అప్పటి జనసంఘ్ పార్టీ , వి.పీ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో మండల్ ఉద్యమాన్ని మందిర్ ఉద్యమం పేరిట ఇప్పటి భారతీయ జనతా పార్టీ రెండు సందర్భాల్లో సంకీర్ణ ప్రభుత్వాలను కూల్చివేసింది.

సామాజిక న్యాయాన్ని నిర్మిస్తామన్న కాంగ్రెస్ పార్టీ, రామరాజ్యాన్ని ఏర్పాటు చేస్తామన్న భారతీయ జనతా పార్టీ బీసీల పట్ల వ్యవహరించవలసిన తీరేనా ఇది ? బీసీలకు రాష్ట్రంలో అనంతరామన్ కమిషన్ ఆధారంగా ప్రభుత్వమిచ్చిన జీవో మీద సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తర్వాత పుంజాల శివశంకర్ పుణ్యాన ,స్వరాజ్యం వచ్చిన 25 సంవత్సరాలకు రాష్ట్రంలోని బీసీలకు విద్యా ,ఉద్యోగ రంగాలలో కేవలం 25 శాతం రిజర్వేషన్స్ 1972 నుంచి మాత్రమే లభిస్తున్నాయి. అలాగే మండల కమిషన్ రిపోర్ట్ పై 1992 లో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత మాత్రమే ఓబీసీలకు కేవలం 27% రిజర్వేషన్స్ విద్యా, ఉద్యోగాలలో లభిస్తున్నాయి .అది కూడా 50% సీలింగ్, క్రిమిలేయర్ లాంటి షరతులతో . రాష్ట్రంలో శివశంకర్ , దేశంలో దేశాయ్, విపి సింగ్ లు చేసిన పనిని కాంగ్రెస్ ,బిజెపి చేయలేకపోయింది. రాజ్యాంగ రచన కాలం నుంచి ఇప్పటివరకు కేంద్రంలో జరిగిన అనేక రాజ్యాంగ సవరణలు సైతం బీసీలకు అన్యాయమే జరిగింది. ఇది దేశంలో బీసీల దుస్థితి.

మండల కమిషన్ ప్రకారం, అదే సమయంలో ముస్లిం ప్రజానీకం జీవనస్థితిగతులపై అధ్యయనం చేసిన సచార్ కమిటీ కూడా మైనారిటీలకు ప్రత్యేక కోటాలను ఇవ్వాలని సిఫారసు చేసింది . అయినప్పటికీ మైనారిటీ వర్గాలకు ఓబీసీ కోటాలో అంతర్భాగంగా సబ్ కోటా కేటాయించడం వలన వెనుకబడిన వర్గాల ప్రజలకు అన్యాయం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 93 కులాల బీసీ జాబితా ని 143 కులాలకు పెంచి, బీసీ రిజర్వేషన్ కోటా పెంచకుండా , బీసీ రిజర్వేషన్లకు గండిపెట్టి మైనారిటీలకు బీసీ కోటాలో సబ్ కోటాను నిర్ణయించడం మోసపూరితమైన విధానం. ముస్లిం రిజర్వేషన్ విషయంలో బిసి ' ఇ ' కేటగిరీని రూపొందించి ముస్లింలకు నాలుగు శాతం కల్పించారు.అలాగే బిసి ' సి ' కేటగిరిలో అంతకుముందే క్రైస్తవులకు ఒక శాతం కల్పించారు. దీనివల్ల 1992 లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన 27 శాతం లో మూడు శాతం రిజర్వేషన్లు బీసీలు కోల్పోతున్నారు.

గత కాంగ్రెస్ హయాంలో దేశంలోని మైనారిటీలకు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల బిల్లు,



మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళా ఉపకోట ఇవ్వకుండా రాజ్య సభలో బిల్లు ఆమోదింప చేసుకున్నారు. అలాగే బిజెపి హయాంలో కూడా అగ్రకులాలలో వెనుకబడిన వారికి విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు కల్పిస్తూ ఈడబ్ల్యూఎస్ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులో ఈసీ మహిళా కోట ఇవ్వకుండా బిల్లు ఆమోదింప చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ హయాంలో ముస్లింలకు విద్యా ,ఉద్యోగ రిజర్వేషన్లు నాలుగు శాతం నుంచి 12% పెంచే బిల్లు ఆమోదింప చేసుకున్నారు .మైనారిటీ రిజర్వేషన్లకు, మహిళా రిజర్వేషన్లకు, అగ్రకుల వెనుకబడిన వారికి రిజర్వేషన్ల బిల్లుల విషయంలో అన్ని రాజకీయ పార్టీలకు ఏలాంటి అభ్యంతరం లేనప్పుడు , బీసీల విషయం వచ్చేసరికి మాత్రం వివక్ష చూపడం-ఆయా పార్టీల అహంభావానికి, నిరంకుశత్వానికి నిలువెత్తు నిదర్శనం.

బీసీ నాయకులమంటూ బీసీ కార్డు ఉపయోగించుకుంటున్న ఏ బీసీ నాయకుడు కూడా ఈ అంశాలలో నిరసిస్తూ తమ పదవికి రాజీనామా చేయలేదు. కనీసం ఈ చర్యలు బీసీల పాలిట అన్యాయమని ఖండించిన బీసీ నాయకులు లేరు. ఇంతటి అన్యాయం చేస్తున్న బీసీలు తమకు ఎందుకు ఓట్లు వేయాలో ఆయా పార్టీ బీసీ నాయకులు సమాధానం చెప్పాలి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే స్థానిక సంస్థల ఎన్నికలలో వెనుకబడిన తరగతుల వారి రిజర్వేషన్లను 34 శాతం కోటాను 24 శాతానికి కుదించి వేసేందుకు పాచికలు కదపడం ప్రారంభిస్తే, 2014 తర్వాత తెలంగాణలో ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం 34 శాతం ను 24 శాతం వరకు, తర్వాత 24 శాతం నుండి 18 శాతం వరకు కుదించారు.ఈ నేపథ్యంలోనే 2023 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ భాగంగా స్థానిక సంస్థలలో బీసీ కమిషన్ ద్వారా కులగణన జరిపి 42 శాతం పెంచడంతో పాటు , స్థానిక సంస్థలలో ఏబిసిడి వర్గీకరణ పద్ధతి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్న కామారెడ్డి డిక్లరేషన్ మాటే లేదు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా , ఇతర బీసీ సంఘాల నేతలు పది రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్నట్లు లేదు. కర్ణాటక స్థానిక సంస్థల కోటా కేసులో గతంలో సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం, అలాగే తమిళనాడు స్థానిక సంస్థల కోటా కేసులో 9 మంది న్యాయమూర్తుల ధర్మాసనం కూడా జనగణన సాక్ష్యాలతో 50 శాతానికి మించి కోటాను ఇవ్వడం సమంజసమే కాగలదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఇందిరా సహాని కేసులో అన్ని రకాల రిజర్వేషన్లు కలిపి 50 శాతానికి మించరాదని, గీసిన రేఖ దాటకూడనిది కాదని ఆ తర్వాత ఇతరేతర సందర్భాలలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు , వెలిబుచ్చిన అభిప్రాయాలోనే స్పష్టమైంది.

కాబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి మనసుంటే మార్గాలనేకం. గత కమిషన్ల సర్వేలు, మల్టీపర్పస్ హౌస్ హెూల్స్ సర్వే, సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా బీసీలకు కనీసం స్థానిక సంస్థల్లోనైనా హామీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతం కోటాను, రాష్ట్ర యూనిట్ గా తీసుకొని కల్పిస్తే బాగుంటుంది.

ఇన్ని రకాలుగా పక్షపాతంతో, వివక్షతో, నిర్దయగా బీసీలను అణిచివేస్తున్న రాజకీయ పార్టీలకు, నాయకులకు బీసీలు ఓట్లు వేయవలసిన అవసరం ఉందా ? అని బీసీ నాయకులు, బీసీ మేధావులు, బీసీ యువకులు , బీసీ సమాజం లోతుగా ఆలోచించాలి.

వచ్చే స్థానిక సంస్థలలో ఓట్లు అడిగే అభ్యర్థులను బీసీ కులాలవారందరూ ఈ అంశాలపై నిలదీయడమే కాక , తమ ఓటు హక్కు వినియోగించుకునే విషయంలో ఈ అన్యాయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకోవాలి. బీసీల అన్యాయాలను దృష్టిలో పెట్టుకొని, బీసీల సంక్షేమం కోసం, బీసీలకు ఒక పార్టీ అవసరాన్ని గుర్తించి ఏర్పాటు చేయబడిన పార్టీ సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా. ఈ విషయాలు బీసీలు స్ఫూర్తిగా తీసుకొని ఐక్యంగా పోరాటపథంలో ముందుకు సాగితే రాజ్యాధికారం బీసీలకు వస్తుంది.

# గురువులను మించిన శిష్యులను తయారు చేద్దాం..!

బ్రహ్మ, విష్ణు, మహేశ్వర రూపాలన్నీ సమ్మిళితమై గురువుగా ఇలలో వెలసి మన ముందు నిస్వార్థ మార్గదర్శకులుగా ఉన్న సంగతి మనందరికీ తెలుసు. నడిచే పరబ్రహ్మగా ఉపాధ్యాయులు రాబోయే విశ్వ తరాలను నిర్మించే మహాయజ్ఞంలో తమ గురుతర బాధ్యతలను విస్మరించక, తమ జీవితాశయాలుగా మలుచుకొని సమాజ దశ దిశలకు బాటలు వేస్తున్నారు. ప్రపంచంలో గురువులేని వ్యక్తి ఉండరు. నిరక్షరాస్యుడి జీవితంలో కూడా తను నమ్మిన గురువు చూపిన మార్గంలో అడుగులు వేస్తారు. నేటి బాలలను రేపటి బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దే నిస్వార్థ జీవులే గురువులు. అన్ని వృత్తులలోకెల్ల ఉపాధ్యాయవృత్తి అత్యంత గౌరవం కలిగినదిగా పేర్కొనబడింది. యువత సన్మార్గంలో నడవడానికి పునాదులు వేసే బాధ్యత తల్లితండ్రుల తరువాత ఉపాధ్యాయుడి మీదనే అధికంగా ఉంటుంది. అమ్మ, నాన్న తరువాత మూడో తల్లి/తండ్రిగా గురువును అభివర్ణిస్తారు.



**జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం-2024:** సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల పాత్రను అభినందించడం, కృతజ్ఞతలను తెలియజేయడం, స్మరించుకోవడం మరిచిపోరాదనే సదుద్దేశంతో సెప్టెంబరు 05న "జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం-2024" భక్తి భావనలతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోంది. దీనికి తోడుగా 'ఐరాస' (ఐక్యరాజ్యసమితి)లోని అతి ముఖ్య విద్యా శాఖ యునెస్కో (యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్) కూడా ప్రతియేటా 05 అక్టోబర్ రోజున "ప్రపంచ/అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం" కూడా పాటించడం జరుగుతుంది. శిశు తరగతి నుండి ఉన్నత విద్య వరకు అధ్యాపకుడి భూమిక ప్రతి దశలో ఉంటుంది. ఉపాధ్యాయులే జ్ఞాన వితరణశీలురుగా గుర్తిస్తూ, ఉపాధ్యాయుల కొరతను తగ్గించారని, ఉపాధ్యాయుల బోధనా పద్ధతిలో వచ్చిన ఆధునిక అనివార్య మార్పులను సవాలుగా తీసుకొని చక్కని బోధనలు చేయడానికి సన్నద్ధం కావాలని, ప్రభుత్వాలు పాఠశాలల్లో అవసర మౌళిక వసతులు కల్పించాలని కోరుతున్నారు. కొన్ని సందర్భాలలో తల్లితండ్రులు చెప్పే విషయాలను కూడా నమ్మని పిల్లలు గురువుల బోధనలను తూచా తప్పక గుడ్డిగా నమ్మతారనేది వాస్తవమని గురువులు తెలుసుకొని మసలుకోవాలి.

**ఆధునిక బోధనా పద్ధతుల ఆకలింపు:** అంతర్జాతీయ స్థాయి విషయ పరిజ్ఞానాన్ని స్వంతం చేసుకొని, ఆధునిక బోధనా పద్ధతులను ఆకలింపు చేసుకొని, పిల్లల మానసిక స్థితిని పసిగడుతూ ఆకర్షనీయ బోధన చేసే విధంగా శిక్షణ తీసుకోవడం లాంటివి ఉపాధ్యాయుల కనీస అవసరాలుగా ప్రపంచదేశాలు భావిస్తున్నాయి. యువతలో విద్యాప్రమాణాలు పెరగాలన్నా, నాణ్యమైన బోధనలు జరగాలన్నా ఉపాధ్యాయులకు ఉన్నత స్థాయి శిక్షణలు తప్పనిసరియని దేశాలన్నీ గుర్తించాయి. స్థానిక విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడంతో మాత్రమే మన రేపటి యువత అంతర్జాతీయ వేదికల్లో రాణించగలుగుతారు. మారుతున్న జీవనశైలి, వెల్లువెత్తుతున్న శాస్త్రసాంకేతికత, విశ్వమే కుగ్రామం అయిన రోజులు, కరోనా విజృంభనతో విద్యాలయాలు మూతపడడంలాంటి పెను సవాళ్ళ మధ్య విద్యాబోధన ప్రక్రియ ప్రమాదంలో పడడం చూసాం. వైజ్ఞానిక విప్లవ విస్ఫోటనానికి అనుగుణంగా ఉపాధ్యాయులు నవీన కొత్త పోకడలను అవగాహన చేసుకొని, తరగతి గదిని ఆటపాటల వేదికగా, ఆసక్తికర బోధనా పద్ధతులను ఆశ్రయించాల్సి ఉన్నది. విపత్తు నిర్బంధనల నడుమ ఆన్లైన్/ఆఫ్లైన్ బోధనలకు అలవాటు పడుతూ, విద్యార్థులను ఆకర్శించాల్సిన బాధ్యత గురువుల మీదనే ఉంది.

**జీవిత పాఠాలు బోధనలు:** ఉపాధ్యాయులు నిర్వహించే పలు బాధ్యతలలో ఒకటి పాఠ్యాంశాల బోధన మాత్రమే కాదు. దీనికి తోడుగా గురువు మంచి స్నేహితుడిగా, మూడో తల్లి/తండ్రిగా, మోధావిగా, మార్గదర్శిగా, ప్రేరకుడుగా, తప్పుదుగులను సవరించే హితుడిగా, సరైన జీవనశైలిని నేర్పే అన్నగా, ఆటపాటల్లో తమ్ముడిగా, పరిపాలనాదక్షుడిగా, సన్మార్గాన్ని చూపే ఆదర్శమూర్తిగా, మంచి సలహాదారుగా, జీవనతత్వాన్ని రుచిచూపే తత్వవేత్తగా అనేక పాత్రలను ఏకకాలంలో నిర్వర్తించాలి. సుఖ జీవనానికి తగు జీతాన్ని, జీవించే కళను నేర్పడమే ఉపాధ్యాయుల బాధ్యత అని అర్థం చేసుకోవాలి. సమాజానికి డాక్టర్, యాక్టర్, లాయర్, ఇంజనీర్, రాజకీయ నాయకుడు, వ్యాపారి, ఆదర్శ ఉద్యోగి, కలెక్టర్, పోలీస్ లాంటి అన్ని వృత్తుల వారిని తయారు చేసే మేధో వితరణ మనోబల యంత్రమే ఉపాధ్యాయుడని మనకు తెలుసు.

**ఉపాధ్యాయుల ఉన్నత లక్షణాలు:** తరగతి గదిలో పాఠ్యాంశాలను బోధించే వారు సాధారణ ఉపాధ్యాయులుగా, స్పష్టతతో వివరించే వారు మంచి ఉపాధ్యాయులుగా, నేర్చుకుంటూ ఎదగాలనే ప్రేరణ కలిగించే వారు ఉత్తమ ఉపాధ్యాయులుగా సమాజంలో పేరు తెచ్చుకుంటారు. విద్యార్థుల్లో నిగూఢంగా దాగివున్న అభిరుచులు, ఆసక్తులను సున్నితంగా విశ్లేషించి, వారి ఎదుగుదలకు నిచ్చెనలా నిలబడగలిగిన వ్యక్తి గురువు ఒక్కరే. ఉపాధ్యాయుడిలో క్రమశిక్షణ, జ్ఞాన సంపన్నత, మార్గనిర్దేశనం, నిర్వాహకయుక్తి, అంకితభావం, కరుణ, బోధనాభిరుచి, అవగాహనా సామర్థ్యం, ఓపిక, ఆదర్శంగా నిలవడం, నియంత్రణాశక్తి, శ్రమించే తత్వం, సంభాషణా చాతుర్యం, జ్ఞాన వితరణలో ఆసక్తి లాంటి ఉన్నత లక్షణాలు ఉండడం తప్పనిసరి అని గురువు నమ్ముతాడు. సమాజానికి వెన్నుముఖగా నిలబడగలిగిన వారే గురుబ్రహ్మలు. దేశ ఆర్థిక సామాజిక నైతిక అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిది. వనరుల కేంద్రం, కనిపించే ధైర్యం, నడిసొచ్చే దైవం, నైపుణ్య కొండ, వ్యక్తిత్వ వికాస అండ, విజ్ఞాన నిధి, శ్రేయస్సును కోరే పెన్నిధి, అనంత విశ్వాసాల సన్నిధిగా గురువు బహుముఖ పాత్రలలో ఒదిగి, సమాజ ఎదుగుదలకు ఉత్ప్రేరకంగా నిలిచే నిస్వార్థజీవి ఉపాధ్యాయుడు మాత్రమే. ఉపాధ్యాయులు వృత్తిలో అలసత్వం వహిస్తే, రాబోయే తరాల పునాదులు కదిలి, బలహీనపడి, సమాజం అల్లకల్లోలం అవుతుందని మరువరాదు.

నేటి ఆధునిక వేగవంతమైన డిజిటల్ ప్రపంచంలో ఉపాధ్యాయులు తమ విధులను విస్మరించక, విలువల బీజాలను లేత మనస్సుల్లో నాటి, మేధో మహా వృక్షాలుగా ఎదిగేలా సాధన చేసి, విశ్వశాంతికి, నవ్య ప్రగతికి బాటలు వేయాలని ఆశిద్దాం.

డా: బుర్ర మధుసూదన్‌రెడ్డి 99497 00037

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# సింగపూర్‌లో ప్రధాని మోడీకి ఘనస్వాగతం

సింగపూర్: భారత ప్రధాని నరేంద్ర మోడీ.. రెండు రోజుల పర్యటన నిమిత్తం సింగపూర్ చేరుకున్నారు. బుధవారం బ్రూనై పర్యటన ముగించుకొని సింగపూర్ చేరుకున్న మోడీకి ఘన స్వాగతం లభించింది. అక్కడ ఉన్న ప్రవాస భారతీయులు మోడీకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోదీ డోలు వాయించి వారిని ఉత్సాహ పరిచారు. తర్వాత ఎన్నారైలతో కలిసి ముచ్చటిం చారు. సింగపూర్ పర్యటనలో భాగంగా..ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధా లపై ఒప్పందాలు జరగ నున్నాయి. చివరి సారిగా 2018 లో సింగపూర్ పర్యటనకు వెళ్లిన మోడీ, మళ్లీ ఇప్పుడు మరోసారి అక్కడ పర్యటిస్తున్నారు. ప్రధాని మోడీ వెంట భారత విదేశాంగ శాఖా మంత్రి జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తోపాటు పలువురు ఉన్నత అధికారులు ఉన్నారు.

ప్రధాని మోడీ పర్యటనలో భాగంగా భారత్, సింగపూర్ దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్య పురోగతిపై ఇరు దేశాల నేతలు సమీక్షించు కుంటారని ప్రాంతీయ మరియు ప్రపంచ సమస్యలపై అభిప్రాయాలను మార్పిడి చేసుకుంటారని బ్రూనై, సింగపూర్కు బయలు దేరే ముందు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది.



# భారత్-బ్రూనై మధ్య నేరుగా విమాన సర్వీసులు



**● చెన్నై నుంచి బ్రూనై కి విమానాలు ● ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి తెస్తాం ● భారత హైకమిషన్ కొత్త కార్యాలయ ప్రాంగణాన్ని ప్రారంభించిన మోడీ ● ఇరు దేశాల మధ్య ద్వై పాక్షిక బంధానికి 40 ఏళ్లు**

బ్రూనై: భారత్, బ్రూనై మధ్య నేరుగా విమాన సర్వీసులను త్వరలోనే ప్రారంభిస్తామని ప్రధాని మోడీ ప్రకటించారు. బ్రూనై పర్యటన సందర్భంగా ఆ దేశ సుల్తాన్ హజీ హసనల్ బోల్కియాతో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ భేటీ అయ్యారు. రక్షణ, వాణిజ్యం, ప్రాంతీయ సహకారం వంటి ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ కీలక ప్రకటన చేశారు. త్వరలో ఇరు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం సుల్తాన్ అధికారిక నివాసం ఇస్తానా నురుల్ ఇమాన్కు చేరుకున్న ప్రధాని మోడీకి బోల్కియా, ఆయన కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం ప్రధాని మోడీ మాట్లాడుతూ.. "భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, ఇండో-పసిఫిక్ విజన్లో బ్రూనై మాకు ముఖ్య భాగస్వామి. ఇరు దేశాల సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల భావోద్వేగాలను పరస్పరం గౌరవించుకుంటాం. ఈ పర్యటనతో రెండు దేశాల మధ్య వ్యూహాత్మక, ద్వైపాక్షిక భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని విశ్వసిస్తున్నా" అని ప్రధాని మోడీ వెల్లడించారు.

**బ్రూనైతో బలమైన సంబంధాలు::** ఈ భేటీ సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలు జరిగినట్లు భారత విదేశాంగ శాఖ అధికారులు వెల్లడించారు. రెండు దేశాల మధ్య త్వరలోనే నేరుగా విమాన సర్వీసులను ప్రారంభించేందుకు అంగీకారం కుదిరినట్లు తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి చెన్నై నుంచి బ్రూనై రాజధానికి విమాన సర్వీసులను ప్రారంభించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం బ్రూనైకు భారత ప్రధాని వెళ్లడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక బంధానికి 40 ఏళ్లయిన సందర్భంగా మోడీ ఈ పర్యటన చేపట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. పర్యటనలో భాగంగా అక్కడి ప్రవాస భారతీయులతో ప్రధాని మంగళవారం ముచ్చటించారు. భారత హైకమిషన్ నూతన కార్యాలయ ప్రాంగణాన్ని మోడీ ప్రారంభించారు. బ్రూనై పర్యటన ముగించుకుని రెండు రోజుల పర్యటన నిమిత్తం సింగపూర్ వెళ్లారు.

## భారత్‌తో కయ్యానికి కాలు దువ్విన నేపాల్

**● భారత భూభాగాల మ్యాప్‌లతో నేపాల్ కరెన్సీ**



కాఠ్మాండు: నేపాల్ మరోసారి కయ్యానికి కాలు దువ్వింది. ఆ దేశం ముద్రించే కరెన్సీపై భారత్లోని భూభాగాల మ్యాప్లను జోడించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. భారత్తో ఉన్న భూ వివాదాన్ని నేపాల్ సెంట్రల్ బ్యాంక్ మరింత రాజేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. లిపులేక్, కాలాపానీ, లింపియాదూర ప్రాంతాలను కాఠ్మాండ్కు చెందినవిగా చెప్పుకొనే ప్రయత్నం చేస్తోంది. ఈ బ్యాంక్ ముద్రించే కరెన్సీ నోట్లపై భారత భూభాగాల మ్యాప్లను కూడా జత చేసింది. దీనికి సంబంధించి ప్రింటింగ్ ప్రక్రియ కూడా మొదలుపెట్టింది. ఆ దేశ సెంట్రల్ బ్యాంక్ ప్రతినిధి దిల్రామ్ పోఖ్రాల్ ఈవిషయాన్ని వెల్లడించిన 'నేపాల?బర్' వెబ్సైట్ పేర్కొంది. ఈ సరికొత్త నోట్ల ముద్రణ ఆరు నెలల నుంచి ఏడాదిలోపు పూర్తవుతుందని దిల్రామ్ పేర్కొన్నారు. నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహల్ నేతృత్వంలోని మంత్రివర్గం సరికొత్త మ్యాప్తో నోట్లను ముద్రించాలని మే 3వ తేదీన నిర్ణయించింది. లిపులేక్, కాలాపానీ, లింపియాదురా ప్రాంతాలను తమ భూభాగాలు పేర్కొంటూ నేపాల్ 2020లో సరికొత్త మ్యాప్లను విడుదల చేసింది. నాటి కేపీ శర్మ వోలీ ప్రభుత్వం ఈమేరకు తీర్మానం చేసింది. దీనికి నాటి పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. భారత్ అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ.. ఆ దేశం అధికారిక పత్రాల్లో వాడే మ్యాప్లను సరికొత్త మ్యాప్లతో భర్తీ చేయడం మొదలుపెట్టింది.

**ఏమిటీ వివాదం:** భారత్-నేపాల్ సరిహద్దుల్లో ఉన్న కాలాపానీతో పాటు లిపులేఖ్, లింపియాదురా ప్రాంతాలు రెండు దేశాల మధ్య వివాదంగా మారాయి. ఉత్తరాఖండ్లోని పితోర్గఢ్ నేపాల్లోని దర్చులా జిల్లాలకు సరిహద్దుగా ఉంది. మహాకాళి నది ఈప్రాంతం నుంచి ప్రవహిస్తోంది. 1816లో సుగౌలీ ఒప్పందం ప్రకారం ఈ నదిని నేపాల్ పశ్చిమ సరిహద్దు. ఇక్కడ కాలపానీ వద్ద అనేక ఉపనదులు కలుస్తాయి. ఇది ట్రై జంక్షన్ వలే ఉంటుంది. నేపాల్, చైనా, భారత సరిహద్దులు ఇక్కడ కలుస్తాయి. దీంతో రక్షణపరంగా భారత్కు కీలకమైంది. భూటాన్లోని డోక్లాంకు ఎంతటి ప్రాధాన్యం ఉందో కాలాపానీ కూడా అంతే. కాలాపానీలోనే మహాకాళి నది పుడుతుంది కాబట్టి పశ్చిమభాగం మొత్తం తమకు చెందినదని భారత్ వాదిస్తోంది. అయితే తూర్పు ప్రాంతమంతా నేపాల్ కిందకు వస్తోందని ఆ దేశం కొత్త వాదనకు తెరతీసింది. 1830కు సంబంధించిన పితోర్గఢ్ రికార్డులను భారత్ తన మద్దతుగా బయటపెట్టింది. 1879లో బ్రిటిషు ఇండియా అధికారులు రూపొందించిన చిత్రపటం మేరకు కాలాపానీ మొత్తం ప్రదేశం భారత్లోనే ఉంది. తాము కొత్తగా ఒక అంగుళం భూమిని కూడా ఆక్రమించుకోలేదని భారత్ గతంలోనే స్పష్టంచేసింది. కాలాపానీతో పాటు లిపులేఖ్ కనుమదారి కూడా తమ ప్రాంతమేనని నేపాల్ వాదిస్తోంది. అయితే 1830 నుంచి ఈ ప్రాంతం తమ అధీనంలో ఉందని భారత్ చెబుతోంది. 1962లో చైనా అక్రమ చొరబాట్ల కారణంగా ఈ కనుమదారిని మూసేశారు. చైనా అధీనంలో ఉన్న టిబెట్లోని కైలాస మానససరోవరం ఉంది. భారత్ నుంచి వెళ్లే యాత్రికులు మూడు మార్గాలైన సిక్కిం, ఉత్తరాఖండ్, నేపాల్ నుంచి వెళతారు. అయితే భారత్లోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని పితోర్గఢ్ నుంచి లిపులేఖ్ వరకు నూతన మార్గాన్ని చేపట్టింది.

# జమ్ము కశ్మీర్‌లో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం

**● ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ముకశ్మీర్ లో అసెంబ్లీ ఎన్నికలు ● రాంబన్, అనంతనాగ్ జిల్లాల్లో రెండు మెగా ర్యాలీలు ● సెప్టెంబర్ 18న జరగనున్న తొలి దశ ఎన్నికలు ● రాహుల్‌తోపాటు ఖర్గే, ప్రియాంక గాంధీ ప్రచారం**

శ్రీనగర్: జమ్ము కశ్మీర్ ఎన్నికల కోసం కాంగ్రెస్ ఎంపీ రాహుల్ రంగంలోకి దిగారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ముకశ్మీర్ లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం అన్ని పార్టీలు ప్రణాళికలు రచిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్నిప్రారంభించారు. రాంబన్, అనంతనాగ్ జిల్లాల్లో రెండు మెగా ర్యాలీలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 18న జరగనున్న తొలి దశ ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ తరపున పోటీ చేసే అభ్యర్థుల కోసమే ఈ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. రాహుల్ గాంధీతోపాటు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ వాద్ర ర్యాలీల్లో ప్రసంగించనున్నారు. జమ్ముకశ్మీర్ లో 40 మంది స్టార్ క్యాంపెయినర్లు ర్యాలీ నిర్వహించనున్నారు. జమ్ముకశ్మీర్ పీసీసీ చీఫ్ తారిఖ్ హమీద్ కర్రా మాట్లాడుతూ..రాహుల్ గాంధీ రాంబన్ లో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. బనిహాల్ అసెంబ్లీ నుంచి పోటీ చేస్తున్న వికార్ రసూల్ వనీకి మద్దతుగా ర్యాలీలో ప్రసంగిస్తారని అన్నారు. దురు స్థానం నుంచి పటీ చేస్తున్న కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గులాం అహ్మద్ మీర్ తరఫున ప్రచారం చేపడతారు. ఇకపోతే, జమ్ముకశ్మీర్ లో మూడు దశల అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ తో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుంది. నేషనల్ కాన్ఫరెన్స్ 51 స్థానాల్లో పోటీ చేయనుండగా కాంగ్రెస్ 32 స్థానాల నుంచి బరిలో దిగనుంది. ఇకపోతే, జమ్ముకశ్మీర్ లోని 90 అసెంబ్లీ స్థానాలకు సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 8న ఫలితాలు రానున్నాయి.



## రహస్య పత్రాలను విడుదల చేస్తా

**● ట్రంప్‌కు మద్దతు ప్రకటించిన జూనియర్ కెన్నడీ**



వాషింగ్టన్: 2024 అధ్యక్ష ఎన్నికల్లో తాను గెలిస్తే అమెరికాలోని అత్యంత రహస్య విషయాలను బట్టబయలు చేస్తానని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ హామీ ఇచ్చారు. ఆయన ఓ పాడ్కాస్ట్ కార్యక్రమంలో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. అధ్యక్ష ఎన్నికల్లో గెలిచి శ్వేత సౌధంలో అడుగుపెడితే యూఎఫ్వో (గుర్తుతెలియని ఎగిరే వస్తువు) దృశ్యాలు, మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ హత్యకు సంబంధించిన పత్రాలు, ఎప్స్టెన్ ఫైల్స్ వంటి రహస్యాలను బహిర్గతం చేస్తానని హామీ ఇచ్చారు.కెన్నడీ విషయంలో తనను డెమోక్రాట్లే ముందుకు నెడుతున్నారని ట్రంప్ పేర్కొన్నారు. ఇప్పటికే చాలా పత్రాలను తాను విడుదల చేసినట్లు చెప్పారు. చాలా మంది తన వద్దకు వచ్చి అలా చేయవద్దని చెబుతున్నారు.. కానీ, నేను వాటిని ముందే విడుదల చేస్తానని స్పష్టంచేశారు.సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్స్టెన్ కేసు ఫైల్స్పై ట్రంప్ స్పందిస్తూ "నేను నేరం చేయలేదు. ఆ కుంభకోణంలో భాగస్వామ్యం లేదు. అదృష్టవశాత్తూ ఎన్నడూ అతడి విలాసవంతమైన ద్వీపానికి వెళ్లలేదు. చాలా మంది అక్కడికి వెళ్లారు. కొంతమందిని కాపాడేందుకు ఆ ద్వీపాన్ని సందర్శించిన వారి జాబితాను రహస్యంగా ఉంచుతున్నారు " అని ట్రంప్ ఆరోపించారు.

కెన్నడీ కుటుంబానికి చెందిన రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్ ఇటీవల అధ్యక్ష ఎన్నికల నుంచి వైదొలగినట్లు ప్రకటించి.. ప్రచారం నిలిపివేశారు. డొనాల్డ్ ట్రంప్నకు ఆయన మద్దతు ప్రకటించారు. ఆయన కోసం తాజాగా జాన్ ఎఫ్ కెన్నడీ హత్య దర్యాప్తు ఫైల్స్ను విడుదల చేయడానికి ట్రంప్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. వాస్తవానికి డెమోక్రట్లు అయిన కెన్నడీ కుటుంబీకులు రిపబ్లికన్ పార్టీకి చెందిన ట్రంప్నకు మద్దతు తెలపడం గమనార్హం. ఇటీవల ట్రంప్తో కలిసి జూనియర్ కెన్నడీ వేదికను కూడా పంచుకొన్నారు.

# ఎమ్మెల్యేలు పార్టీ మారితే పెన్షన్ కట్



**● హిమాచల్ ప్రదేశ్ కీలక నిర్ణయం ● కొత్త బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సీఎం ● సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్‌తో అసెంబ్లీ ఆమోదం ● హిమాచల్ చట్టం ప్రకారం 5ఏళ్లు పనిచేసిన ఎమ్మెల్యేకు రూ.36వేల ఫించన్**

షిమ్లా: పార్టీ ఫిరాయింపులపై హిమాచల్ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.పార్టీ మారిన ఎమ్మెల్యేలకు పెన్షన్ సదుపాయాన్ని నిలిపివేయనుంది. దీనికి సంబంధించిను సవరణ బిల్లుకు రాష్ట్ర శాసనసభ బుధవారం ఆమోదం తెలిపింది. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటును ఎదుర్కొన్న ఎమ్మెల్యేలకు ఈ కొత్త నిబంధన వర్తించనుంది. ఫిరాయింపులను అరికట్టేందుకు హిమాచల్ప్రదేశ్ శాసనసభ (సభ్యుల పింఛన్లు, అలవెన్సులు) సవరణ బిల్లు-2024ను ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. దీనిపై సుదీర్ఘంగా చర్చించిన తర్వాత ఓటింగ్ నిర్వహించి ఈబిల్లును శాసనసభ ఆమోదించింది."ఏదైనా ఒక సమయంలో ఫిరాయింపు నిరోధక చట్టం కింద అనర్హత వేటును ఎదుర్కొన్న శాసనసభ్యులు ఇకపై పింఛను పొందే వెసులుబాటు ఉండదు"అని బిల్లులో పేర్కొన్నారు. హిమాచల్ప్రదేశ్ చట్టాల ప్రకారం ఐదేళ్ల కాలం ఎమ్మెల్యేగా పనిచేసిన శాసనసభ్యులకు నెలకు రూ.36వేల పింఛను ఇస్తున్నారు. ఐదేళ్లకు మించి పదవీకాలం ఉన్న ఎమ్మెల్యేలకు ప్రతి ఏడాదికి రూ.వెయ్యి చొప్పున అదనంగా పెన్షన్ అందజేస్తున్నారు.

మరోవైపు..ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన రాజ్యసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్కు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేశారు. ఆ తర్వాత బడ్జెట్ సమావేశాల సమయంలోనూ పార్టీ విప్పు కాదని వీరు సభలకు హాజరుకాలేదు. దీంతో పార్టీ ఫిరాయింపుల చట్టం కింద వారిపై అనర్హత వేటు పడింది. అనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో వీరిలో ఇద్దరు మళ్లీ విజయం సాధించి సభలో అడుగుపెట్టారు. మిగతా నలుగురు ఓటమి పాలయ్యారు.

# వైద్యురాలిపై హత్యాచార ఘటన..రాష్ట్రాలకు కేంద్రం కీలక ఆదేశాలు

**● భద్రతా చర్యలపై నివేదిక కోరిన కేంద్రం ● ఈనెల 10లోపు నివేదిక ఇవ్వండి ● సీసీ కెమెరాలు పనిచేసేలా చూస్తూ..నిరంతరం పర్యవేక్షించాలి ● దాడులకు పాల్పడితే విధించే శిక్షల వివరాలను ఆసుపత్రిలో స్పష్టంగా ప్రదర్శించాలి ● ఇంగ్లీష్ తోపాటు స్థానిక భాషల్లో నోటీసులు ఉండాలి**

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన.. వైద్యుల భద్రతపై ఎన్నో ప్రశ్నల్ని లేవనెత్తింది. ఈ క్రమంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం ప్రభుత్వం లేఖ రాసింది. వారి భద్రత కోసం తీసుకున్న (కార్యాచరణ ప్రణాళిక) చర్యలపై సెప్టెంబర్ 10వ తేదీలోపు నివేదికను అందించాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర వైద్యారోగ్య కార్యదర్శి అపూర్వ చంద్ర ఈ లేఖ పంపారు.

కోల్కతాలో వైద్యురాలిపై హత్యాచార ఘటనపై దేశవ్యాప్తంగా పెను దుమారం కొనసాగుతోంది. ఓ వైపు దీనిపై ఆందోళనలు జరుగుతుండగానే.. ఉత్తరాఖండ్, మహారాష్ట్ర ..తదితర రాష్ట్రాల్లో వైద్యులు, నర్సులపై అఘాయిత్యాలు, దాడుల వంటి ఘటనలు చోటుచేసుకోవడం దిగ్భ్రాంతి కలిగించింది. వైద్యుల భద్రతకు సంబంధించి ఇటీవల సుప్రీంకోర్టు కీలక సూచనలు చేసిన సంగతి తెలిసిందే.

ఆ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలను అప్రమత్తం చేసింది. పని ప్రదేశంలో వైద్యారోగ్య సిబ్బందికి భద్రత నిమిత్తం అవసరమైన చర్యలను సూచించింది. ఈ మేరకు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, డీజీలకు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి లేఖ రాసిన సంగతి తెలిసిందే. తాజా లేఖలో ఆ చర్యలను ప్రస్తావించింది.

**కేంద్రం చేసిన సూచనలివే:**

వైద్యారోగ్య సిబ్బంది రక్షణ కోసం ఉన్న చట్టాలు, వారిపై దాడులకు పాల్పడితే బాధ్యులకు విధించే శిక్షలకు సంబంధించిన వివరాలను ఆసుపత్రి ప్రాంగణంలో స్పష్టంగా ప్రదర్శించాలి. ఇంగ్లీష్ తోపాటు స్థానిక భాషల్లో ఈ నోటీసులు ఉండాలి. ఆసుపత్రుల్లో హింసాత్మక ఘటనల నియంత్రణ, వైద్యుల భద్రత కోసం అమలు చేయాల్సిన వ్యూహాల కోసం సీనియర్ వైద్యులు, పాలనాధికారులతో కమిటీలను ఏర్పాటు చేయాలి.

ఆసుపత్రుల్లోని కీలక ప్రదేశాల్లోకి సాధారణ ప్రజలు, రోగుల బంధువుల కదలికలపై నియంత్రణ ఉండాలి. విజిటర్ పాస్ పాలసీని కఠినంగా అమలు చేయాలి. రాత్రి విధుల సమయంలో క్యాంపస్లోని ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి రెసిడెంట్ డాక్టర్లు, నర్సులు సురక్షితంగా వెళ్లేలా సదుపాయాలు కల్పించాలి. రాత్రివేళల్లో ఆసుపత్రి క్యాంపస్లోని అన్ని భవనాలు, హాస్టళ్లలో తగిన వెలుతురు ఉండేలా చూడాలి. రాత్రి విధుల సమయంలో హాస్పిటల్ క్యాంపస్లో రొటీన్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలి.ఆసుపత్రిని స్థానిక పోలీసు స్టేషన్కు అనుసంధానం చేయాలి. లైంగిక వేధింపులపై విచారణ కోసం అంతర్గత కమిటీని ఏర్పాటు చేయాలి. క్యాంపస్లోని ప్రతి మూలా సీసీటీవీ కెమెరాలు పనిచేసేలా చూస్తూ వాటిని నిరంతరం పర్యవేక్షించాలి.



## ఉక్రెయిన్ మంత్రివర్గ ప్రక్షాళన



కీవ్: రష్యాతో యుద్ధం కీలక దశకు చేరుకున్న తరుణంలో ఉక్రెయిన్లో రాజకీయంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా కీలక శాఖలు నిర్వహిస్తున్న మంత్రులు రాజీనామా చేస్తున్నారు. తాజాగా విదేశాంగ శాఖ మంత్రి దిమిత్రి కులేబా రాజీనామా చేసినట్లు పార్లమెంట్ స్పీకర్ వెల్లడించారు. మంత్రివర్గ పునర్వ్యస్థీకరణలో భాగంగా కులేబాతో పాటు పలువురు మంత్రులు ఇప్పటికే రాజీనామాలు సమర్పించారు. వారిలో ఉక్రెయిన్ ఉప ప్రధాని ఓల్హా స్టెఫానిష్యాన్, వ్యూహాత్మక పరిశ్రమల శాఖ మంత్రి ఒలెక్సాండర్ కామిషిన్ ఉన్నారు. ఉక్రెయిన్లో కీలక మంత్రులు రాజీనామా చేయడంతో అక్కడ రాజకీయంగా ఎలాంటి పరిస్థితులు నెలకొన్నాయనే చర్చ మొదలైంది. ప్రక్షాళన గురించి అధ్యక్షుడు జెలెన్ స్కీ కీలక ప్రకటన చేశారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేసేదిశగా మార్పులు జరుగుతాయని జెలెన్స్కీ అన్నారు. "రానున్నకాలం ఉక్రెయిన్కు అత్యంత కీలకం. ఆశించిన ఫలితాలు రావాలంటే.. కొన్ని విభాగాలను బలోపేతం చేయాల్సి ఉంటుంది" అని తెలిపారు. ఉక్రెయిన్ అధికార పార్టీ (సర్వెంట్ ఆఫ్ ది పీపుల్ పార్టీ) హెడ్ డేవిడ్ అరాకామియా మాట్లాడుతూ.. "ముందుగా చెప్పినట్టుగా ఈ వారంలో మంత్రివర్గం పునర్వ్యస్థీకరణ జరుగుతుంది. అలాగే క్యాబినెట్ మంత్రులకు సంబంధించి 50 శాతానికి పైగా సిబ్బంది కూడా మారనున్నారు. తొలగింపులు, అపాయింట్మెంట్లు జరగనున్నాయి" అని తెలిపారు.

# చైనాలో 'రొమాన్స్ ట్రాప్' కలకలం

**● విద్యార్థులకు భద్రతా వ్యవహారాల శాఖ అలర్ట్ ● అందమైన అమ్మాయిలు, అబ్బాయిలతో జాగ్రత్త ● ట్రాప్‌లో పడితే జీవితం నాశనమే ● వారు విదేశీ గూఢచారులై ఉండొచ్చు..బీ కేర్ ఫుల్ ● విదేశీ నిఘా సంస్థలు 'రొమాన్స్ ట్రాప్'లను ఎంచుకుంటున్నాయి ● విద్యార్థులకు చైనా భద్రతా వ్యవహారాల శాఖ హెచ్చరిక**

బీజింగ్: తమ దేశ విద్యార్థులకు చైనా ప్రభుత్వ రంగ సెక్యూరిటీ ఏజెన్సీ కీలక సూచనలు చేసింది. అందమైన అబ్బాయిలు, అమ్మాయిల ట్రాప్ లో పడొద్దని హెచ్చరించింది. వారు విదేశీ గూఢచారులు అయి ఉంటారని, అలాంటి వారికి దూరంగా ఉండాలని పేర్కొంది. ఈ మేరకు బీజింగ్ భద్రతా వ్యవహారాల మంత్రిత్వ శాఖ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. "చైనీస్ విద్యార్థులను ఆకర్షించేందుకు కొన్ని విదేశీ నిఘా సంస్థలు 'రొమాన్స్ ట్రాప్'లను ఎంచుకుంటున్నాయి. మిమ్మల్ని వలలో వేసుకుని దేశ సున్నితమైన, రహస్య సమాచారాన్ని రాబట్టేందుకు విదేశీ గూఢచారులు ప్రయత్నించే అవకాశాలున్నాయి. ఉద్యోగాల ఆశ జూపి లేదా ఆన్లైన్ డేటింగ్ అంటూ యువ విద్యార్థులను ఆకట్టుకుంటారు. ముఖ్యంగా రీసెర్చ్ డేటా గురించి తెలిసిన విద్యార్థులను వారు లక్ష్యంగా చేసుకోవచ్చు. కొందరు ఆన్లైన్లో తమ పేర్లు, ముఖాలు మార్చుకుని రొమాంటిక్ ట్రాప్లోకి లాగే అవకాశం ఉంది. అందుకే అందమైన అబ్బాయిలు, అమ్మాయిలకు దూరంగా ఉండండి" అని చైనా ఆ ప్రకటనలో హెచ్చరించింది.

ఇందులో ఏ దేశం పేరును బీజింగ్ ప్రత్యక్షంగా ప్రస్తావించలేదు. ఈ భద్రతా మంత్రిత్వ శాఖ గతేడాది విచాట్ ఖాతాను తెరిచింది. అప్పటి నుంచి విదేశీ గూఢచారుల గురించి తరచూ హెచ్చరికలు చేస్తూనే ఉంది. బ్రిటన్కు చెందిన ఓ నిఘా సంస్థ.. చైనా ప్రభుత్వంలో పనిచేసే ఓ జంటను గూఢచర్యం కోసం నియమించుకుందని ఈ ఏడాది జూన్లో సంచలన ఆరోపణలు చేసింది. మరో వైపు చైనా, పశ్చిమ దేశాల మధ్య పరిస్థితిని పరిశీలిస్తే.. ఇరు వైపులా కొన్నేళ్లుగా గూఢచర్య ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. కొంతకాలంగా కేసులు కూడా బయటికొస్తున్నాయి. ఇటీవల న్యూయార్క్ గవర్నర్ ఆఫీసులో పనిచేసిన ఓ మాజీ ఉద్యోగిని పోలీసులు అరెస్టు చేశారు. చైనాకు ఏజెంట్గా పనిచేసినట్లు ఆ వ్యక్తిపై అభియోగాలు దాఖలయ్యాయి.



## నైజీరియాలో కిరాతక ఉగ్రదాడి



నైజీరియా: సుదీర్ఘకాలంగా ఉగ్ర వాద దాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఆఫ్రికా దేశం నైజీరియాలో మరో ఘోరం చోటుచేసుకుంది. ఈశాన్య రాష్ట్రం యోబేలో బోకోహరమ్ మిలిటెంట్లు గ్రామాలపై విరుచుకు పడ్డారు. కన్పించిన వారిని కన్పించి నట్లుగా కాల్చి చంపారు.ఈ కిరాతక దాడుల్లో 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. యోబేలోని తర్మువా కౌన్సిల్ ప్రాంతం లో దాదాపు 50మంది ఉగ్రవాదులు మోటార్ సైకిళ్లపై వచ్చి ఈ దాడికి తెగబడ్డారు. మార్కెట్లు, ప్రార్థనా స్థలాలు, ఇళ్లల్లోకి చొరబడి కాల్పులు జరిపారు. భవనాలను నిప్పుబెట్టి బీభత్సం సృష్టించి అనేకమందిని పొట్టనబెట్టుకున్నారు.

ఈ ఘటనలకు బొకోహరమ్ ఇస్లామిక్ సంస్థే కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు.ఇప్పటి వరకు 102మృతదేహాలను పోలీసులు గుర్తించారు.చాలా మంది ఆచూకీ తెలియరాలేదని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.

బొకోహరమ్ గురించి ఈ ప్రాంత వాసులు నిఘా వర్గాలకు సమాచారం ఇచ్చారని, అందుకు ప్రతీకారంగానే వారు దాడులకు తెగబడ్డారని చెబుతున్నారు. గ్రామస్థులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఇటీవల భద్రతా దళాలు ఆపరేషన్ చేపట్టి అనేకమంది బొకోహరమ్ సభ్యులను మట్టుబెట్టినట్లు తెలుస్తోంది.2009లో నైజీరియా ప్రభుత్వంపై తిరుగు బాటుకు దిగిన బొకోహరమ్ మిలిటెంట్లు తరచూ దాడులకు పాల్పడుతున్నారు.

# యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు

- ముందస్తు చర్యల వల్ల మూడు వేల మందిని రక్షించాం
- రాష్ట్ర వ్యాప్తంగా 133 పునరావాస కేంద్రాలు
- వరద ప్రాంతాలల్లో ఆహారం, త్రాగునీరుకు ఏలోటు రావద్దు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కష్ట కాలంలో ఉన్న ప్రజలను కాపాడుకునేందుకు వరద ప్రభావిత ప్రాంతాలల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరణ పనులు చేపట్టాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వర్షాలు, వరదలు సహాయక చర్యలపై ఒకవైపు తన నియోజక వర్గం పాలేరులో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బాధితులకు భరోసా కల్పిస్తూనే మరోవైపు రాష్ట్రంలోని వివిద జిల్లాల్లో పరిస్థితులను మంగళవారం నాడు ఆయా జిల్లా కలెక్టర్లతో టెలిఫోన్ లో సమీక్షించారు. పాలేరు నియోజక వర్గంలోని ఖమ్మం రూరల్, తిరుమలయపాలెం మండలాలల్లో పర్యటించారు. గంట గంటకు హైదరాబాద్ లోని విపత్తుల నిర్వహణ విభాగం అధికారులతో మాట్లాడుతూ అప్రమత్తం చేస్తూ వారికి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీచేస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలల్లో నెలకొన్న పరిస్థితులకు అనుగుణంగా సహాయక చర్యలు కొనసాగించాలని మంత్రి గారు అధికారులను ఆదేశించారు. విపత్తుల నిర్వహణ విభాగంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు వస్తున్న ఫిర్యాదులు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగితెలుసుకున్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని పూర్తి వివరాలను జిల్లాల నుంచి తెప్పించుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో 117 గ్రామాలలో 67 వేల మంది భారీ వర్షాలు, వరదల వల్ల ప్రభావితమయ్యారని, ఇందులో ఒక ఖమ్మం జిల్లాలోనే 49 వేల మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 133 పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసి 10,538 మందిని తరలించడం జరిగిందని తెలిపారు. తమ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలవల్ల 3039 మందిని రక్షించుకోగలిగామని తెలిపారు.



# నేడు గ్లోబల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్



- ప్రతిష్ఠాత్మక సదస్సు ఆరంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి
- ప్రపంచం నలుమూలల నుంచి ఏఐ రంగ ప్రముఖులు, వివిధ సంస్థలు హాజరు
- రాష్ట్రాన్ని ఏఐ హబ్‌గా తీర్చిదిద్దటమే లక్ష్యంగా ప్రణాళికలు
- ఇప్పటికే ఫోర్త్ సిటీలో 200 ఎకరాల విస్తీర్ణంలో ఏఐ సిటీ ఏర్పాట్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రాన్ని ఏఐ హబ్ గా తీర్చిదిద్దటంతో పాటు 2030 నాటికి హైదరాబాద్ ను ఐటీలో బెంగళూరును అధిగమించడమే లక్ష్యంగా పెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక కార్యక్రమ నిర్వహణకు సిద్ధమైంది. గురువారం గ్లోబల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారు. 'మేకింగ్ ఏఐ వర్క్ ఫర్ ఎవ్రీ వన్' అనే థీమ్ తో రేపు, ఎల్లుండి హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. దేశంలోనే మొదటి సారి నిర్వహిస్తున్న ఈ గ్లోబల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్ కు ప్రపంచం నలుమూలల నుంచి ఏఐ రంగంలో పేరు పొందిన ప్రముఖులు, వివిధ సంస్థలకు చెందిన 200 మంది ప్రతినిధులు పాల్గొనబోతున్నారు. ఏఐ రంగంలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ఖాన్ అకాడమీ అధినేత సల్ ఖాన్, ఐబీఎం నుంచి డానియెలా కాంబ్, %ఇ% ప్రైజ్ ఫౌండేషన్ పీటర్ దయామండిస్ తదితర ప్రముఖులు ఈ సదస్సుకు హాజరుకానున్నారు. ఐటీ రంగంలో ప్రపంచంలో అందరి దృష్టిని ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సదస్సును నిర్వహిస్తోంది. హైదరాబాద్ లో నిర్మించనున్న ఫోర్త్ సిటీలో 200 ఎకరాల విస్తీర్ణంలో ప్రతిష్ఠాత్మకంగా ఏఐ సిటీ ని ఏర్పాటు చేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. రాష్ట్రాన్ని ఏఐ హబ్ గా తీర్చి దిద్దేందుకు.. ప్రపంచ దిగ్గజ సంస్థల పెట్టుబడులను ఆహ్వానించేందుకు ఇటీవల అమెరికా పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రాధాన్యమిచ్చారు. ఇందులో భాగంగా వివిధ రంగాల్లో ఏఐ సేవలను అభివృద్ధి అవకాశాలతో.. భవిష్యత్తు కార్యాచరణతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రోడ్ మ్యాప్ ను రూపొందించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఐటీ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను, అందుకు రాష్ట్రంలో ఉన్న అనుకూల వాతావరణాన్ని ఈ సదస్సు ప్రపంచానికి చాటి చెపుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా ఈ సదస్సులో హై-ప్రొఫైల్ ప్యానెల్ డిస్కషన్స్, ఇంటరాక్టివ్ సెషన్ లు ఏర్పాటు చేశారు. సదస్సులో పాల్గొనబోయే వారు ఏఐ రంగం అభివృద్ధికి తమ ఆలోచనలను, భవిష్యత్తు అవకాశాలు, కొత్త ఆవిష్కరణలపై చర్చలు జరుపుతారు. సామాజిక బాధ్యతగా సమాజంపై ఏఐ ప్రభావం, నియంత్రణ, సవాళ్లను డిస్కస్ చేస్తారు. కొత్త సాంకేతికత పరిజ్ఞానంతో చేపట్టే పరిశోధనలు, స్టార్టప్ డెమోలు, అభివృద్ధి దశలో ఉన్న వినూత్న ప్రాజెక్టను ఈ సందర్భంగా ప్రదర్శించనున్నారు. రెండు రోజుల ఈవెంట్లో ప్రధాన వేదికతో పాటు నాలుగు అదనపు వేదికలు ఏర్పాటు చేశారు. అన్ని వేదికలపై ఏఐకి సంబంధించి వేర్వేరు అంశాలపై చర్చలు, ఇష్టాగోష్టి సెషన్స్ నిర్వహించే ఏర్పాట్లు చేశారు.

# విద్యా కమిషన్ ఏర్పాటు అభినందనీయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః విద్యా కమిషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని జవహర్ లాల్ మంచ్ రాష్ట్ర చైర్మన్ మామిడి రిషికేశ్ రెడ్డి అన్నారు. విద్యా కమిషన్ ఏర్పాటు సందర్భంగా గాంధీ భవన్ లో జవహర్ బాల్ మంచ్ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న జిట్టా సునీల్ కుమార్ యాదవ్ లు పాల్గొన్నారు. గాంధీభవన్ లో జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర చైర్మన్ మామిడి రిషికేశ్ రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం కు ముఖ్య అతిథి గా రాష్ట్ర మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి విచ్చేసి పిల్లల సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా విద్యా కమిషన్ ఏర్పాటు చేశారని ప్రభుత్వాన్ని పొగడ్తలతో ముంచెత్తారు. అంతేకాకుండా జేబీఎం పిల్లల సమస్యల మీద అలుపెరుగని పోరాటం చేస్తున్న కృషికి ఫలితం లభించిందని ఆయన జేబీఎం ను మరోసారి అభినందించారు. జేబీఎం రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పిల్లల సమస్యల మీద సానుకూలంగా స్పందిస్తూ విద్యా కమిషన్ ను ఏర్పాటుచేసిన ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రి మండలి కి ధన్యవాదాలు తెలిపారు.

# బుడమేరు గండి పూడ్చే పనులు

- డ్రోన్ లైవ్ ద్వారా పర్యవేక్షిస్తున్న మంత్రి లోకేష్
- పనుల గురించి సీఎం చంద్రబాబుకు వివరణ



విజయవాడ : బుడమేరు గండి పూడ్చే పనులను డ్రోన్ లైవ్ ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షిస్తున్నారు మంత్రి నారా లోకేష్.. క్షేత్రస్థాయిలో ఉన్న మంత్రి నిమ్మల రామానాయుడుతో సమన్వయం చేసుకుంటూ పనులు వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టారు.. వివిధ శాఖల సమన్వయంతో అవసరమైన యంత్రాలు, సామాగ్రిని అక్కడి పంపిస్తున్నారు లోకేష్. ఇక, బుడమేరు దగ్గర జరుగుతున్న పనులను పర్యవేక్షించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. సీఎంకు డ్రోన్ లైవ్ వీడియో చూపిస్తూ పనులు జరుగుతున్న తీరు, వేగవంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను వివరించారు లోకేష్. ప్రధానంగా 2, 3 వంతెనల వద్ద పడిన గండ్లపై దృష్టి పెట్టామని తెలిపారు.. బుడమేరు గండి పూర్చే పనులను గంటగంటకు సమీక్షిస్తున్నామని తెలిపారు మంత్రి నారా లోకేష్.. ఈ రెండుచోట్ల నుంచే వరద నీరు అజిత్ సింగ్ నగర్ లోకి ప్రవేశిస్తున్నదని చెప్పిన ఆయన.. ప్రస్తుతం బుడమేరులో 5వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని వెల్లడించారు.. అది కాస్తా 8 వేల క్యూసెక్కులకు చేరుకునే అవకాశం ఉందన్నారు.. సాధ్యమైనంత త్వరగా గండ్లను పూడ్చుడానికి అన్ని చర్యలు చేపట్టామని వెల్లడించారు.. మరోవైపు.. కృష్ణా నదిలో భారీగా తగ్గింది వరద ప్రవాహం.. ప్రకాశం బ్యారేజీ వద్ద ప్రస్తుత ప్రవాహం 3,93,952 క్యూసెక్కులుగా ఉంది.. ఇక, విజయవాడ నగరంలో ముమ్మరంగా సహాయ కార్యక్రమాలు చేపట్టారు అధికారులు..

# యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పనులు



- విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టండి
- విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టండి
- వరదల నేపథ్యంలో విద్యుత్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వరదల నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం లో స్పష్టం చేశారు. బుధవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ పునరుద్ధరణ క్రమంలో అధికారులు, సిబ్బంది ఏ సమస్య వచ్చినా డిస్కొంట్ సీఎండీల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో సాహసోపేతంగా సిబ్బంది పనిచేసి గతంలో ఎన్నడూ లేని రీతిలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు శరవేగంగా చేపట్టారని అభినందించారు. విద్యుత్ పునరుద్ధరణ సమయంలో క్షేత్రస్థాయిలోని సిబ్బంది భద్రత చర్యలు తీసుకొని పనిచేయాలని సూచించారు. భద్రతా చర్యల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించే రాదని అన్నారు. ప్రతి వినియోగదారుడి పైన ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న సీఎండీలతో సచివాలయం నుంచి డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. వరదల మూలంగా విద్యుత్ సంస్థకు భారీ నష్టం ఏర్పడింది, నష్టం అంచనాలను స్పష్టంగా నమోదు చేసి వేగంగా నివేదిక రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో ఇంధన శాఖ సీఎం డి రోనాల్డ్ రోస్, జే ఎం డి శ్రీనివాస్, ఓ ఎస్ డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

- వరంగల్‌కి చెందిన మావోయిస్టు అగ్రనేత హతం
- ఎన్‌కౌంటర్‌లో 9 మంది మావోయిస్టులు మృతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఛత్తీస్ గఢ్లో మావోయిస్టుల కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. ఇటీవల దంతెవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్లో తొమ్మిది మంది మావోయిస్టులు మృతిచెందారు. అయితే వీరిలో మావోయిస్టు అగ్రనేత మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ దాదా రణదేవ్ దాదా ఉన్నారు. కేంద్ర మిలిటరీ ఇన్చార్జ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ బార్డర్ ఇంచార్జ్ గా వ్యవహరించిన ఏసోబు అలియాస్ జగన్ మృతిచెందినట్టు దంతేవాడ పోలీసులు ప్రకటించారు. మావోయిస్టు అగ్రనేత ఉమ్మడి వరంగల్ జిల్లా కు చెందినవాడు కావడంతో అక్కడ విషాదఛాయలు అలుముకున్నాయి. అగ్రనేత స్వగ్రామం కాజీపేట మండలం టేకులగూడెం అని, ఇటీవల జరిగిన భారీ ఎన్ కౌంటర్ లో జగన్ కూడా చనిపోయాడని దంతేవాడ ఎస్పీ తాజాగా ప్రకటించారు. ఛత్తీస్ గఢ్లో ఆపరేషన్ మావోయిస్టుల లక్ష్యంగా బలగాలు కూంబింగ్ ను కొనసాగిస్తున్నాయి. భారీ వర్షాల సమయంలో మావోయిస్టులను ప్రాంతాలు మారుతున్నారు. ఈ క్రమంలో పోలీస్ బలగాల కూంబింగ్ కొనసాగించారు. రెండు రోజుల కిందట ఉదయం జరిగిన ఎన్ కౌంటర్ తొమ్మిది మంది మావోయిస్టులు చనిపోయినట్టు దంతేవాడ పోలీసులు ధృవీకరించారు. ఛత్తీస్ గఢక్ రాష్ట్రంలోని దంతెవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు సమాచారం అందింది. దాంతో అప్రమత్తమైన పోలీస్ బలగాలు దంతెవాడ, బీజాపూర్ ప్రాంతంలోని అడవులను జల్లెడ పట్టారు. ఈ క్రమంలో పోలీస్ బలగాలకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో తొమ్మిది మంది మావోయిస్టులు చనిపోయినట్టు దంతెవాడ పోలీసులు ధృవీకరించారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రదేశంలో భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకొని, అనంతరం సైతం కూంబింగ్ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఎన్కౌంటర్లో చనిపోయిన మావోయిస్టుల వివరాలు, వారిపై రివార్డ్ ఎంతంటే రణదేవ్ (మాచర్ల ఏసోబు అలియాస్ జగన్) పోస్ట్ డికెఎస్జెడ్సిఎం వరంగల్ నివాసిపై రివార్డు - రూ.25 లక్షలు, సుశీల మడకం, భర్త జగదీష్. పోస్ట్- ఉసిఎం రివార్డు - రూ.5 లక్షలు కుమారి శాంతి, పోస్ట్- 31పీఎల్ సభ్యులు. రివార్డు - రూ.5 లక్షలు, కోసా మాద్వి, హోదా- మలంగిర్. ఏరియా కమిటీ పార్టీ సభ్యుడు - రివార్డు- రూ.5 లక్షలు.5. గంగి ముచకి, హోదా- కాటేకల్యాణ్ ఏరియా కమిటీ సభ్యుడు - రివార్డు-రూ.5 లక్షలు. లలిత, పోస్ట్- డివిసిఎం సుర్క్షా దళ్ సభ్యుడు, రివార్డు - రూ.5 లక్షలు. కవిత, పోస్ట్ గార్డ్ ఆఫ్ ఏఓబిసిఏజెడ్ గా ఉన్నారు, ఆమెపై రివార్డు - రూ.5 లక్షలు. కమలేష్. ప్లాటూన్ మెంబర్- బీజాపూర్ నివాసి, రివార్డ్ - రూ. 2లక్షల హిడ్మే మంకం, డివిసిఎం సుర్క్షా దళ్ సభ్యుడు, రివార్డు - రూ.2 లక్షలు రివార్డ్ గా ఉంది.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

- ప్రమాదంలో నలుగురు భారతీయులు మృతి
- వీరిలో ముగ్గురు హైదరాబాద్ వాసులు
- టెక్సాస్ రాష్ట్రం అన్నాలోని రోడ్డు నం.75లో జరిగిన ఘటన



హైదరాబాద్: అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం అన్నాలోని రోడ్డు నం.75లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు భారతీయులు మృతిచెందారు. వీరిలో ముగ్గురు హైదరాబాద్కు చెందిన వారు కాగా.. మరొకరు తమిళనాడు వాసి. శుక్రవారం చోటుచేసుకున్న ఈ ప్రమాదం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతుల్లో హైదరాబాద్కు చెందిన ఆర్యన్ రఘునాథ్, ఫరూఖ్, లోకేశ్ పాలచర్ల, తమిళనాడుకు చెందిన దర్శిని వాసుదేవన్ ఉన్నట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. కార్ పూలింగ్ ద్వారా ఈ నలుగురు బెన్టోన్విల్లె ప్రాంతానికి వెళ్లేందుకు ఒకే వాహనంలో ఎక్కారని తెలిపారు. వరుసగా 5 వాహనాలు ఒకదానినొకటి అతివేగంగా ఢీకొనడంతో ప్రమాదం సంభవించినట్లు అధికారులు వెల్లడించారు. డల్లాస్లో బంధువును కలిసి ఇంటికి వెళ్తున్న ఆర్యన్ రఘునాథ్, భార్యను కలిసేందుకు లోకేశ్, యూనివర్సిటీకి వెళ్తున్న దర్శిని వాసుదేవన్, ఫరూఖ్ ఈ కారులో ఎక్కారు. వీరు ప్రయాణిస్తున్న వాహనానికి మంటలు అంటుకోవడంతో బయటకు రాలేకపోయినట్లు తెలుస్తోంది. వీరి మృతదేహాలు గుర్తు పట్టలేనంతగా కాలిపోవడంతో కార్ పూలింగ్ యాప్లో నమోదైన వివరాల ఆధారంగా ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. వీరి మృతిపై స్నేహితులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# శాస్త్రవేత్త కుటుంబానికి ప్రభుత్వ సహకారం

- వరదల్లో కొట్టుకునిపోయి మృతిచెందిన యువ శాస్త్రవేత్త కుటుంబానికి తండ్రి, కూతుర్లకు రూ. ఐదు లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా
- కుటుంబ సభ్యులకు చెక్ అందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- చెక్‌తో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారీ వర్షాలతో పోటెత్తిన వరదల్లో కొట్టుకునిపోయి మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ లతో కలిసి బుధవారం అందజేశారు. కారేపల్లి మండలం గంగారాం తండా కు చెందిన మోతీలాల్, ఆయన కుమార్తె యువ శాస్త్రవేత్త అశ్విని వరదల్లో కారుతో సహా కొట్టుకుపోయి మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి ఒక వ్యక్తికి ఐదు లక్షల రూపాయల చొప్పున రు. 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎక్స్ గ్రేషియా తో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, పత్రాన్ని అందజేశారు. అశ్విని మరణంతో దేశం, ప్రపంచం ఒక యువ శాస్త్రవేత్తను కోల్పోయిందని మంత్రి అన్నారు. ప్రభుత్వం మృతుల కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మోతీలాల్, అశ్విని చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు.

# మాజీ మంత్రి బొత్సకు నిరసన సెగ

- 5 రోజుల తర్వాత ఎందుకొచ్చారు.. నిలదీసిన వరద బాధితులు

విజయవాడ: నగరంలోని రాజరాజేశ్వరిపేటలో బుధవారం సాయంత్రం వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు నిరసన సెగ తగిలింది. ఇళ్లు మునిగిన ఐదు రోజుల తర్వాత ఎందుకొచ్చారని బాధితులు బొత్సను నిలదీశారు. సాయం అందకుండా అడ్డుపడుతున్నారంటూ వైకాపా నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద బాధితులకు ఏం సాయం చేశారని మహిళలు ప్రశ్నించారు. అధికారంలో లేనోళ్లం ఏటి సేత్తాం అంటూ.. మహిళలకు సమాధానం చెప్పలేక బొత్స వెనుదిరిగారు.

## ఎన్‌ఓపీఆర్‌యూఎఫ్
# జాతీయ ప్రధాన కార్యదర్శిగా మాచన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఓల్డ్ పెన్షన్ స్కీమ్ పునరుద్దరణ కోసం దేశ వ్యాప్తంగా పోరాటం చేస్తున్న నేషనల్ ఓల్డ్ పెన్షన్ రెస్టోరేశన్ యునైటెడ్ ఫ్రంట్ కు జాతీయ ప్రధాన కార్యదర్శి గా మాచన రఘునందన్ నియమితులు కానున్నారు. ఈ మేరకు బుధవారం నాడుమాచన మాట్లాడుతూ ఈ నెల 16న కొత్త ఢిల్లీ లో జరిగే ఓ సమావేశం లో ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు బి పి రావత్ అధికారికంగా ప్రకటిస్తారని రఘునదన్ చెప్పారు.

## తెలంగాణ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్
# కోటి రూపాయల విరాళం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: విపత్తుల సమయంలో తెలంగాణకు తన వంతు సహాయంగా కోటి రూపాయల విరాళాన్ని ఇవ్వనున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సి ఎం రేవంత్ రెడ్డి చేతికి తానే స్వయంగా వెళ్ళి అందజేస్తానని తెలపడం జరిగింది. విపత్తులు వచ్చినప్పుడు ఒకరినొకరు సహాయ పడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇతర పార్టీ నాయకులు కూడా తమ వంతు సహాయం చేయాలని ఈ విధంగా చెప్పారు. ఇంతకుముందే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కోటి రూపాయలు విరాళాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.

# గొప్ప మనసు చాటుకున్న రైతు!

## వరద బాధితుల కోసం డ్రోన్‌తో ఆహార పదార్థాల అందజేత



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ లో వరుసగా కురుస్తున్న భారీ వర్షాలతో వరదలు ముంచెత్తుతున్నాయి. ముఖ్యంగా వరదల ధాటికి విజయవాడ నగరం గజ గజ వణికిపోయింది. లోతట్టు ప్రాంతాలు మొత్తం నీటితో నిండిపోవడంతో అధికారులు పడవ సహాయంతో బాధితులకు సాయం చేస్తున్నారు. కొంతమందిని పడవల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భారీ వరదల కారణంగా ఇండ్లల్లో ఉండలేక, బయటకు రాలేక బాధితులు నరకం అనుభవిస్తున్నారు. విజయవాడలో వరద బాధితుల కోసం ఓ రైతు గొప్ప మనసు చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే..ఆంధ్రప్రదేశ్ వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వారిని ఆదుకునేందుకు సహాయక చర్యలు ప్రభుత్వం వేగవంతం చేసింది. హెలికాప్టర్లు, పడవలు వెళ్లలేని ప్రదేశాలకు డ్రోన్ల ద్వారా ఆహార పదార్థాలను పంపిణీ చేస్తున్నారు. ఈ విషయం తెలియడంతో భీమవరం కు చెందిన రైతు పెద్ద మనసు చాటుకున్నాడు. పొలాల్లో మందులు పిచికారీ చేసే డ్రోన్ తో విజయవాడకు వెళ్లాడు.. ఆ డ్రోన్ సాయంతో ఆహారం అవసరం ఉన్నవాళ్లకు అందజేస్తున్నాడు. వరదల్లో చిక్కుకొని బయటకు రాలేని పరిస్థితిలో ఉంటూ నిత్యావసర సరుకుల కోసం ఎదురు చూస్తున్న బాధితులకు డ్రోన్ సాయంతో అందిస్తున్నాడు. జక్కంపూడి, వాంబే కాలనీ ప్రాంతాల్లో రెండు రోజుల నుంచి డ్రోన్ తో పాలు, బిస్కెట్లు, ఆహార పదార్థాలు బాధితులకు చేరవేస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న నగర ప్రజలు రైతు శ్రీనివాస రావుపై ప్రశంసలు కురిపిస్తున్నారు. వరద బాధితుల ఇబ్బందులు తెలుసుకొని మంచి మనసుతో సాయం అందిస్తున్న రైతు శ్రీనివాసరావుకు హ్యాట్సాఫ్ చెబుతున్నారు.

# కాంగ్రెస్ ఏ మంచి పని చేసినా హరీష్ రావుకు నచ్చదేమో?

## ఇరిగేషన్ మంత్రిగా తెలంగాణ భవిషత్తును దృష్టిలో పెట్టుకొని ఏం చేసారు - మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మంచి పని చేసినా హరీష్ రావుకి నచ్చట్లేదని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హరీష్ రావు ఇరిగేషన్ మంత్రిగా ఉండి భవిషత్తును దృష్టిలో పెట్టుకొని ఏ మంచి కార్యక్రమం చేయలేదన్నారు ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి. తెలంగాణ లో 90 శాతం చెరువులను కబ్జా చేసింది బీఆర్ఎస్ నాయకులే అని, నేను ప్రూవ్ చేయడానికి సిద్ధమన్నారు ఆయన. ఆ పాపం అప్పుడు ఇరిగేషన్ మంత్రిగా ఉన్న హరీష్ రావు దే అని, మామా అల్లుళ్ళకు సుఖర ముఖం శిక్ష పడటం ఖాయం ,తప్పించుకోలేరన్నారు ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి. శిక్ష నుండి తప్పించుకోవడానికే హహరీష్ రావు దేవుళ్ళ దగ్గరకు పోతుండని, హైదరాబాద్ లో చెరువుల ఆక్రమణలను తొలగించడానికి సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా తెచ్చిండన్నారు. అంతేకాకుండా..'కేటీఆర్ కేవలం ట్విట్టర్ లో లొల్లి పెట్టడానికే పనికొస్తడు. కేటీఆర్ తొందరపడి మాట్లాడి తర్వాత క్షమాపణ చెప్పడంలో గిన్నిస్ బుక్ రికార్డ్ లకు ఎక్కిండు. వరంగల్ లో బీభత్సం జరగడానికి కారణం చెరువుల ఆక్రమణ. బీఆర్ఎస్ పది సంవత్సరాలు కండ్లు మూసుకొని ఉండబట్టే ఈ దుస్థితి ఏర్పడింది. హైదరాబాద్ నగరాన్ని శుద్ధి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి మూసి రివర్ ప్రక్షాళన చేపట్టిండు. తెలంగాణలో ఉన్న అన్ని పట్టణాలలో రెవిన్యూ భూములు కబ్జాలకు గురైంది. ఏనాడు కేసీఆర్ ,వాళ్ళ నాయకులకు కాపాడే సోయి రాలేదు. సీఎం రేవంత్ రెడ్డి వాటిని వెనుకకు తీసుకునే కార్యక్రమం చేస్తున్నారు. పెద్ద పట్టణాలలో,మున్సీ పాలిటిలో హైడ్రా ను ఉపయోగించి అక్రమ కట్టడాలను తొలగిస్తామని మాట ఇచ్చిండ్రు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను స్వాగతించండి. ప్రభుత్వంపై బురద జల్లి, బురద రాజకీయం చేయకండి.' అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.



# విలువలతోనే గురువులకు గౌరవం

## నేడు జాతీయ ఉపాధ్యాయదినోత్సవం

**ఆయుధం కన్నా అక్షరం గొప్పది. కత్తి కన్నా కలం గొప్పది. అక్షరం, కలం విలువలు ప్రసాదించిన గురువు ఈ రెండింటి కంటే గొప్పవాడు. ఎందుకంటే గురువు లేనిది అక్షరం లేదు. అక్షరం లేనిదే కలం లేదు. ఎగిరే గాలిపటం విద్యార్థి అయితే దానికి ఆధారం గురువు. గురువు విద్య అందించడమే కాకుండా సభ్య సమాజంలో ఎలా ప్రవర్తించాలో నేర్పడం ద్వారా ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల మధ్య ప్రత్యేకమైన బంధాన్ని సృష్టిస్తారు. వ్యక్తి, సమాజం మరియు సమాజం యొక్క పురోగతి, శ్రేయస్సు కోసం గురువు యొక్క మార్గదర్శకత్వం చాలా అవసరం. వ్యక్తి వికాసానికి, దేశాభివృద్ధికి గురువుల ప్రోత్సాహం, అనుగ్రహం, ఆశీస్సులు అనివార్యం. ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం గర్వకారణం.**



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతి చోట, ప్రతి నోట ఉపాధ్యాయులే సమాజ నిర్దేశకులు. రేపటి తరాన్ని రూపొందించే భాగ్య విధాతలని, విద్యాకమిటీ చైర్మన్ నుండి భారత రాష్ట్రపతి వరకు ఉపాధ్యాయులను గుర్తుచేసుకుంటూ ఘనంగా సత్కరిస్తుంటారు. సెప్టెంబర్ 5 ను టీచర్స్ డే రోజునైతే గంబీరోపన్యాసాలతో జరపడం పరిపాటి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సెప్టెంబర్ 5న ఉపాధ్యా య దినోత్సవంగా జరుపుకోవటం 1 9 6 2 లో మొదలైంది.



రాధాకృష్ణన్ ఒకనాడు ఉపాధ్యాయుడిగా ఉండి రాష్ట్రపతి స్థాయి ఎదిగారు. దేశవిదేశాల్లో ఉన్న ఆయన శిష్యులు, శ్రేయోభిలాషులు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపదలుచుకొన్నామని ఆహ్వానించితే, నా జన్మదినమైన సెప్టెంబర5 ఉపాధ్యాయదినోత్సవంగా జరుపుకుంటే తాను ఆనందిస్తానని చెప్పడంతో ఇక నాటి నుంచి సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుతున్నారు. అన్ని ఉద్యోగాల లాంటిది కాదు ఉపాధ్యాయ ఉద్యోగం. విద్యార్థుల ఆశయాలను, ఆకాంక్షలను గుర్తించి వాటి సాకారానికై విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులదే. మంచి విద్యార్థులనే గాక మంచి సమాజాన్ని కూడా నిర్మించగల సత్తా ఉన్నది కూడా ఉపాధ్యాయులదేనని నమ్మిన రాధాకృష్ణన్ విద్యార్థులు చెడిపోతున్నారంటే దానికి సగం బాధ్యత ఉపాధ్యాయులదేనని, ఉపాధ్యాయవృత్తికి ప్రతిభ ఒక్కటే కొలమానం కాదు. ప్రతిభతో పాటు ఆ 15 లక్షణాలు ఉన్న వ్యక్తే ఆ వృత్తికి అర్హుడు. సత్యం చెప్పటం, సత్యాన్ని తన జీవిత పర్యంతం ఆచరించటం, తోటి మానవుల యందు దయ, దాక్షిణ్యం, కరుణ, మైత్రి, నమ్రత, వినయం, అణకువ, ధర్మబద్ధంగా సంసారం చేయటం, కోపాన్ని నిగ్రహించుకోవటం, ఆధ్యయనం, బోధన ఉపాధ్యాయుని విధులుగా విశ్వసించారు.

డాక్టర్ రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5,1888న మద్రాసులోని తిరుత్తిణి నగరంలో జన్మించారు. ప్రాథమిక విద్యను తిరువళ్ళూర్లో,రేణుగుంటలో పాఠశాల ఉన్నత విద్యను, మద్రాసు యూనివర్సిటీలో ఎం.ఎ పూర్తిచేసుకుని 1921లో కలకత్తా విశ్వవిద్యాలయంలోని ప్రతిష్టాత్మకమైన 5వ కింగ్ జార్జ్ ఆచార్యపీఠాన్ని అధిష్టించా రు. 1929లో ఇంగ్లాండ్లో మాంచెస్టర్ కాలేజి ప్రిన్సిపల్గా ఆ పిదప ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో ఆచార్యుడిగా పనిచేసారు. 1931లో సర్వేపల్లికి 'సర్' బిరుదు లభించింది. ఆయన మైసూరు, మద్రాసు, కలకత్తా, ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయాలలో ఆచార్యులుగా పనిచేసి 1931లో ఆంధ్రాయూనివర్సిటీ వైస్ ఛాన్సలర్గా పదవీ బాధ్యతలు చేపట్టారు. యునెస్కో అధ్యక్షులుగా,మాస్కోలో భారత రాయబారిగా పనిచేసిన సర్వేపల్లి 1952లో ఉపరా ష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించి 1962లో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. గొప్ప రచయిత, తత్త్వవేత్త అయిన రాధాకృష్ణన్ సమకాలీన దార్శనికులలో ఒకరంటే అతిశయోక్తి కాదు. ఉపాధ్యాయుడు ఎట్లా ఉండాలి? విద్యార్థికి, ఉపాధ్యాయునికి మధ్య ఎట్లాంటి సంబంధం ఉండాలి? ఎలాంటి లక్షణాలు వుంటే ఉపాధ్యాయునికి గుర్తింపు, గౌరవం లభిస్తాయి? సంఘ ధర్మాన్ని ఉపాధ్యాయుడు ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాలను మౌద్గల్య మహర్షి తైత్తరియ ఉపనిషత్తులో పేర్కొన్నారు. ఉపాధ్యాయునికి ఉండవల్సిన లక్షణాలతో పాటు తైత్తరీయ ఉపనిషత్తు విద్యార్థులకు ఉండవల్సిన లక్షణాలు, ఆశయాలు, విధుల గురించి కూడా వివరించింది. దాదాపుగా అలాంటి వాటినే గోల్డ్ స్మిత్ 'ది విలేజ్ స్కూల్ మాస్టర్' లో వివరించారు. కేవలం ఒకరోజు శాలువా కప్పి మిగిలిన రోజులన్నీ విద్యారంగ దుస్థితికి టీచర్లను దోషులను చేసి అవమానించే పద్ధతికి స్వస్తి చెప్పి అందరికి సమాన విద్య అవకాశల కోసం ప్రభుత్వం చొరవచూపాలి. అదేవిధంగా సమాజంలో గుణాత్మకమైన మార్పును తీసుకొచ్చే ఉపాధ్యాయులు ముందుగా తమలో నైతికత, సామాజిక, లౌకిక, ప్రజాస్వామ్య, శాస్త్రీయ విలువలను పెంపొందించుకోవాలి అన్నది రాధాకృష్ణన్ అభిప్రాయం.

ఉపాధ్యాయునికి ఉండాల్సిన లక్షణాలు, ఆశయాలు విధులకు సంబంధించిన అంశాలన్నింటిని రాధాకృష్ణన్ తాను సమర్పించిన 'విశ్వవిద్యాలయాలు- విద్యావిధానం' అనే నివేదికలో వివరించారు. విశ్వవిద్యాలయాలు విద్యార్థులలో మంచి నాయకత్వ లక్షణాలు కలిగించే నాగరికతా కేంద్రాలుగా భాసిల్లి మన ప్రాచీన సాంస్కృతిక వారసత్వానికి ప్రతిబింబాలుగా నిలబడాలి. మన విద్యావిధానం మానవీయ విలువలను ఇనుమడింపచేయాలి. మనుషులలో నిగూఢంగా ఉన్న సామర్థ్యాలను వెలికితీసి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి. విద్యార్థుల మానసిక పరిపక్వతకే కాక వారి శారీరక అభివృద్ధికి అవి దోహదపడాలి. విద్యాబోధనలో మాతృభాషకు ప్రాధాన్యం ఇచ్చి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం మొదలగు ప్రజాస్వామిక విలువలను విశ్వవిద్యాలయాలు కాపాడాలి. అందుకు ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలి. కానీ నేడు ఉపాధ్యాయులకు విషయ పరిజ్ఞానం ఆశించిన స్థాయిలో లేక పోవడంతో బోధనా ప్రమాణాలు క్షీణించిపోతున్నాయి. దీనికి తోడుగా ఉపాధ్యాయులలో సామాజిక, నైతిక విలువలు క్షీణించటం, అత్యధికులు ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ ప్రభావంతో స్వప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వటంతో ఉపాధ్యాయవృత్తి మసకబారుతున్నది. బోధనా ప్రమాణా లు విద్యాప్రమాణాలు క్షీణించిపోవడానికి ఒక్క ఉపాధ్యాయులే కారణం కాదు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావిధానాలు కూడా కొంత వరకు కారణాలే. బోధనా ప్రమాణాలు, విద్యాప్రమాణాలు సామాజిక నైతిక విలువలు పడిపోతున్న ఈ తరుణంలో ఉపాధ్యాయ దినోత్సవం ఉపాధ్యాయులకు తమ విధులను, బాధ్యతలను గుర్తుకు తెచ్చి ఆ వృత్తికి న్యాయం చేయటంలో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, నిత్యం హక్కుల గురించి మాట్లాడేవారికి బాధ్యతలను గుర్తింపచేస్తుందని ఆశిద్దాం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పడిపోవడానికి ప్రపంచీకరణ ,ప్రైవేటీకరణ విధానాల్లో భాగంగా ప్రభుత్వాలు వాటిని నిర్వీర్యం చేస్తున్నాయనే విమర్శ ఉంది.

**డాక్టర్ సంగని మల్లేశ్వర్, విభాగాధిపతి, జర్నలిజం శాఖ,**
**కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్,**
**9866255355**







## ఐసీసీ ర్యాంకింగ్స్.. బాబర్ అజామ్.. ఐదేళ్ల తర్వాత టాప్-10 నుంచి ఔట్

స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో పాకిస్థాన్ ఓటమిపాలైంది. బంగ్లాదేశ్ రెండు టెస్టుల్లో గెలిచి సిరీస్ క్లీన్‌స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది. ఈ సిరీస్‌లో పాక్ మాజీ టెస్టు కెప్టెన్ బాబర్ అజామ్ రాణించలేకపోయాడు.
నాలుగు ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 64 పరుగులే చేశాడు. దీంతో ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో బాబర్ అజామ్ ఐదేళ్ల తర్వాత టాప్-10లో చోటు కోల్పోయాడు. తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో బాబర్ మూడు స్థానాలు దిగజారి 12వ స్థానంలో నిలిచాడు. 2019 డిసెంబర్‌లో అతడు 13వ ర్యాంకులో ఉన్నాడు. ఆ తర్వాత టాప్ 10లోకి వచ్చాడు.
ప్రస్తుతం పాక్ నుంచి మహ్మద్ రిజ్వాన్ (10వ స్థానం) ఒక్కడే టాప్-10లో ఉన్నాడు. భారత ఆటగాళ్లు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ వరుసగా ఆరు, ఏడు, ఎనిమిది స్థానాల్లో కొనసాగుతున్నారు. ఇటీవల లార్డ్స్‌లో శ్రీలంకపై రెండు సెంచరీలు చేసిన ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ (922 పాయింట్లు) అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు.
న్యూజిలాండ్ బ్యాటర్లు కేన్ విలియమ్సన్ (859) రెండో స్థానంలో, డారిల్ మిచెల్ (768) మూడో స్థానంలో నిలిచారు. ఆస్ట్రేలియా క్రికెటర్ స్టీవ్ స్మిత్ (757) ఒక స్థానం మెరుగై నాలుగో స్థానం దక్కించుకున్నాడు. ఇంగ్లాండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (753) ఐదో స్థానానికి పడిపోయాడు.

# భారత్ కొత్త రికార్డు..



## అథ్లెట్లకు మోడీ ఫోన్!

పారాలింపిక్స్‌లో భారత్ 20 పతకాలు సాధించి రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. గత టోక్యో పారాలింపిక్స్‌లో 19 పతకాలను సాధించిన భారత అథ్లెట్లు.. ఇప్పుడా సంఖ్యను దాటేశారు. ఇంకా పతకాంశాలు మిగిలే ఉన్నాయి. దీంతో టీమ్ఇండియా మెడల్స్ మరిన్ని పెరిగే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ అథ్లెట్లతో ప్రత్యేకంగా సంభాషించారు. పతకాలు గెలిచిన అథ్లెట్లకు అభినందనలు తెలిపారు. బరిలో నిలిచిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ బ్రూనై నుంచి సింగపూర్ పర్యటనకు బయల్దేరారు. బ్రూనైలో అధికారిక సమావేశాలు ముగిసిన అనంతరం అథ్లెట్లతో మోదీ ప్రత్యేకంగా సంభాషించారు. పతకాలు సాధించిన దీప్తి జీవాంజి, మరియప్పన్ తంగవేలు, శరద్ కుమార్, సుందర్ సింగ్ గుర్జార్, అజీత్ సింగ్ తదితరులను అభినందిస్తూ మోదీ ఇప్పటికే సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈసారి లక్ష్యం 25..పారాలింపిక్స్ ప్రారంభానికి ముందు భారత్ 25 పతకాలను లక్ష్యం చేసుకొని బరిలోకి దిగింది. మొత్తం 84 మందితో కూడిన అథ్లెట్ల బృందం పారిస్‌కు చేరుకుంది. టోక్యో రికార్డును అధిగమించిన భారత్.. పాతిక టార్గెట్‌ను కొట్టడం కష్టమేం కాదు. కేంద్రం నుంచి పారా అథ్లెట్లకు పూర్తిస్థాయిలో సహకారం లభించడం వల్లే ఇదంతా సాధ్యమైంది. అత్యున్నత స్థాయిలో శిక్షణ, పరికరాలు, విదేశీ నిపుణుల సూచనలు అందేలా చేయడం, సాయ్ క్రీడా కేంద్రాల్లో సాధన కీలక పాత్ర పోషించాయి. క్రీడాకారులను సమాయత్తం చేసేందుకు అంతర్జాతీయ స్థాయిలో 110కిపైగా పోటీలకు పంపించింది. పారాలింపిక్స్‌లో పతకాల వేటకు బరిలోకి దిగిన అథ్లెట్ల కోసం రూ. 22 కోట్లు కేటాయించగా.. క్వాలిఫైడ్ అంశాల కోసం రూ. 74 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది.

## భారత్ ఖాతాలో మరో రజతం



పారాలింపిక్స్‌లో భారత్ మరో రజత పతకం సాధించింది. పురుషుల షాట్‌పుట్ ఎఫ్46లో ప్రపంచ ఛాంపియన్ సచిన్ సర్జేరావు ఖిలారీ (16.32 మీ) రెండో స్థానంలో నిలిచి రజతం దక్కించుకున్నాడు. కెనడాకు చెందిన గ్రెగ్ స్టువర్ట్ (16.38 మీ) స్వర్ణం కైవసం చేసుకున్నాడు. క్రోయేషియా అథ్లెట్ బకోవిక్ లుకా (16.27 మీ) కాంస్యం సాధించాడు. ఇదే విభాగంలో పోటీపడిన భారత అథ్లెట్లు మహ్మద్ యాసర్, రోహిత్ కుమార్ వరుసగా ఎనిమిది, తొమ్మిది స్థానాల్లో నిలిచారు. ఈ పారాలింపిక్స్ ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో భారత్‌కిది 11వ పతకం కాగా.. ఓవరాల్‌గా మెడల్స్ సంఖ్య 21కి చేరింది. మరోవైపు.. టేబుల్ టెన్నిస్ మహిళల సింగిల్స్54లో భారత్‌కు నిరాశ ఎదురైంది. టోక్యోలో రజతం సాధించిన భవీనా పటేల్ ఈ సారి క్వార్టర్స్‌లోనే ఇంటిముఖం పట్టింది. 1-3 (12-14, 9-11, 11-8, 6-11)తో యింగ్ జౌ (చైనా) చేతిలో ఓటమిపాలైంది. షూటింగ్ మిక్స్‌డ్ 50 మీటర్ల పిస్టల్ ఎస్‌హెచ్1 క్వాలిఫికేషన్‌లో నిహాల్ సింగ్ 19వ, రుద్రాంశ్ ఖండేవాల్ 22వ స్థానాల్లో నిలిచారు.

### గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్‌గా

## సక్సెస్ అయ్యాడా? లేదా?



భారత జట్టు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన గౌతమ్ గంభీర్‌కు తొలి పర్యటనలో మిశ్రమ ఫలితాలు దక్కాయి. శ్రీలంకతో టీ20 సిరీస్‌ను భారత్ నెగ్గగా.. వన్డే సిరీస్‌ను కోల్పోయింది. అంతమాత్రన గంభీర్ సక్సెస్ అయ్యాడా? లేదా? అనేది చెప్పడం సరైంది కాదని భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ వ్యాఖ్యానించాడు. త్వరలో స్వదేశం వేదికగానే బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌తో సిరీస్‌ల్లో భారత్ తలపడనుంది. ఆ తర్వాత అత్యంత కీలకమైన ఆస్ట్రేలియా పర్యటన ఉంది. వీటితో పాటు ఐసీసీ ఈవెంట్లలో టీమ్ఇండియా ఫలితాల తర్వాతే గంభీర్ కోచ్‌గా సక్సెస్ అయ్యాడా? లేడా? అనేది తేలుతుందని సెహ్వాగ్ పేర్కొన్నాడు. ఇప్పుడున్న జట్టుతో కోచ్‌కు కఠిన సవాళ్లు ఎదురుకావని అభిప్రాయపడ్డాడు. కోచ్‌కు ఇప్పుడున్న జట్టులోని ప్రతి ఒక్కరితో పెద్దగా ఇబ్బందేం లేదు. అందరూ ప్రొఫెషనల్ క్రికెటర్లే. ఇటీవలే భారత్ టీ20 ప్రపంచ కప్‌ను భారత్ సొంతం చేసుకుంది. గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్‌గా వచ్చాక.. టీమ్‌లోని ప్రతి ఒక్కరికీ తమ పాత్రపై స్పష్టమైన అవగాహన వచ్చే ఉంటుంది. మ్యాచ్ సమయంలో ఏం చేయాలనేది తెలుసు. ఇప్పుడిదే భారత జట్టుకు బెనిఫిట్‌గా మారుతుందని భావిస్తున్నా. అదే సమయంలో భారత్ జట్టుపై భారీ అంచనాలు ఉన్నాయి. కానీ, కోచ్‌గా గంభీర్‌కు సవాళ్లు తక్కువ. ప్లేయర్లకు ఛాలెంజెస్ ఎక్కువ. ఇప్పుడు మనం పొట్టి కప్ విజేతలం. రాబోయే ఐసీసీ టైటిళ్లను గెలవాలనే ఒత్తిడీ ఎక్కువగానే ఉంటుంది. అందుకే, కోచ్ కంటే జట్టు సభ్యులే కఠిన సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. గంభీర్ వారికి సాయం చేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటాడు. జట్టు గెలవాలనేదే గంభీర్ అభిమతం. ఐసీసీ టైటిళ్లను సొంతం చేసుకుంటేనే కోచ్‌గానూ విజయవంతమైనట్లు అందరూ భావిస్తారు అని సెహ్వాగ్ వెల్లడించాడు. మూడు మేజర్ టైటిళ్లివే.. గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్‌గా 2027 వన్డే ప్రపంచ కప్ ముగిసే వరకూ ఉంటాడు. ఈలోగా వన్డే కప్‌తోపాటు మరో రెండు మేజర్ ఐసీసీ ట్రోఫీలు జరగనున్నాయి. వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఉన్నాయి. పాక్ వేదికగా (హైబ్రిడ్ మోడల్‌లో జరిగే అవకాశం) ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. 2013లో చివరిసారిగా టీమ్ఇండియా గెలుచుకుంది. 2017లో పాక్ విజేతగా నిలిచింది. ఇప్పటికే రెండుసార్లు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకున్న భారత్.. ఒక్కసారి కూడా ఛాంపియన్ కాలేదు. వచ్చే ఏడాది జూన్‌లో డబ్ల్యూటీసీ ఫైనల్ జరగనుంది.

## అభిషేక్ శర్మకు యువీ బర్త్ డే విషెస్

## సింగిల్స్‌పైనా ఫోకస్ పెట్టు



సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మ పుట్టిన రోజు సందర్భంగా అతడి మెంటార్ యువరాజ్ సింగ్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మ నేడు 23వ పుట్టిన రోజు జరుపుకొంటున్నాడు. ఈ నేపథ్యంలో అతడి మెంటార్ యువరాజ్ సింగ్ అభిషేక్‌కు బర్త్‌డే విషెస్ తెలుపుతూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్‌గా మారుతోంది. అందులో హ్యాపీ బర్త్ డే అభిషేక్. ఈ ఏడాది నువ్వు మరిన్ని సింగిల్స్ తీస్తావని ఆశిస్తున్నాను. కష్టపడి పని చేస్తూనే ఉండు అని వ్యాఖ్యను జత చేస్తూ ఓ వీడియో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారుతోంది. ఐపీఎల్ 17వ సీజన్‌లో భారీ హిట్టింగ్‌తో బౌలర్లను అభిషేక్ బెంబేలెత్తించిన విషయం తెలిసిందే. హైదరాబాద్ విజయాల్లో అత్యంత కీలక పాత్ర పోషించిన బ్యాటర్‌గా అతడు పేరు పొందారు. అదే సీజన్‌లో 41 సిక్సులు కొట్టి.. ఐపీఎల్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత బ్యాటర్‌గా అవతరించాడు. విరాట్ కోహ్లీని (2016లో 38 సిక్సర్లు) అధిగమించాడు. జింబాబ్వేతో () జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో (20) అభిషేక్ శర్మ డకౌట్‌గా వెనుదిరిగిన సంగతి తెలిసిందే. ఐపీఎల్-2024లో సన్‌రైజర్స్ తరఫున అద్భుత ప్రదర్శన చేసి.. టీ20ల్లోకి అడుగుపెట్టిన అతడు తొలి మ్యాచ్‌లోనే నిరాశపరచడం అభిమానులను కాస్త కలవరపెట్టింది. ఈ విషయంపై ఇటీవల అభిషేక్ మాట్లాడుతూ నేను డకౌట్ అయినా.. యువరాజ్ ఎందుకు సంతోషించారో ఇప్పటికీ తెలియదుగానీ, మంచి ప్రారంభం అని ప్రోత్సహించారు.
ఆయన నాకు మెంటార్‌గానే కాకుండా జీవితంలోనూ మార్గదర్శిగా నిలిచారు అని అన్నాడు. యువరాజ్ లాగనే అభిషేక్ శర్మ కూడా ఆల్‌రౌండర్. లెఫ్ట్ హ్యాండ్ స్పిన్నర్. అలవోకగా సిక్సర్లు కొట్టగలడు. అందుకే యువరాజ్‌ను అభిషేక్ మెంటార్‌గా భావిస్తుంటాడు. ఆయన కూడా తన అనుభవంతో విలువైన సూచనలు, సలహాలు ఇస్తుంటారు. అయితే యువీ ప్రస్తుతం అభిషేక్, శుభ్‌మన్ గిల్, అన్మోల్‌ప్రీత్ సింగ్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్‌లతో సహా పలువురు యువ పంజాబ్ క్రికెటర్లకు మెంటర్‌గా వ్యవహరిస్తున్నారు.

## ఈ అవార్డు రిక్షావాలాకే అంకితం

**బంగ్లా ఆల్‌రౌండర్**
**మెహిదీ హసన్ ఢాకా**



పాకిస్థాన్‌పై బంగ్లాదేశ్ చిరస్మరణీయ టెస్టు సిరీస్ విజయం సాధించింది. వారి గడ్డపై పాక్‌ను చిత్తు చేసిన బంగ్లా 2-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది. జింబాబ్వే, వెస్టిండీస్‌పైనే కాకుండా ఇప్పుడు పాకిస్థాన్‌పైనా టెస్టు సిరీస్‌ను తొలిసారి బంగ్లా సొంతం చేసుకుంది. మొదటి టెస్టులో 10 వికెట్ల తేడాతో విజయం సాధించిన బంగ్లా.. రెండో టెస్టును 6 వికెట్ల తేడాతో గెలుచుకుంది. ఈ సిరీస్‌లో 10 వికెట్లు తీసిన బంగ్లా ఆటగాడు మెహిదీ హసన్ మిరాజ్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును దక్కించుకున్నాడు. ఒకవైపు బంగ్లాదేశ్‌లో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తమవుతున్నప్పటికీ క్రికెట్ టీమ్ మాత్రం అపూర్వ విజయం సాధించడం గమనార్హం. ఆ నిరసనల్లో ప్రాణాలు కోల్పోయిన ఓ రిక్షా పుల్లర్‌కు తన అవార్డును అంకితం ఇస్తున్నట్లు మెహిదీ ప్రకటించాడు. విదేశీ గడ్డపై నాకిదే తొలి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు. 8వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి ఆడటం చాలా కష్టం. ఇతర బ్యాటర్ల సాయంతో స్ట్రైక్‌ను రొటేట్ చేయడానికి ప్రయత్నించా. లిటన్ దాస్, ముష్ఫికర్‌తో భాగస్వామ్యాలు నిర్మించా. బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌నూ ఆస్వాదించా. ఐదు వికెట్ల ప్రదర్శన చేయడం ఎప్పుడూ ఆనందమే. మేం మ్యాచ్‌లో పుంజుకోవడానికి అది కారణం కావడం బాగుంది. గత టీ20 ప్రపంచ కప్‌లో ఆడలేకపోయా. కానీ, జట్టులోకి తిరిగి వచ్చాక మంచి ప్రదర్శన ఇవ్వగలుగుతున్నా. పాక్‌పై సిరీస్‌ను సొంతం చేసుకోవడంలో ప్రతిఒక్కరి పాత్ర కీలకం. మా దేశంలో తీవ్ర సంక్షోభం కొనసాగుతున్న సంగతి తెలిసిందే.
ఈసమయంలోనూ కలసికట్టుగా మేం ఆడి విజయం సాధించాం. నాకు వచ్చిన తొలి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ ఇదే. దీనిని నా దేశ ప్రజల కోసం అంకితం చేద్దామనుకుంటున్నా. ఇటీవల విద్యార్థుల నిరసనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిలో రిక్షా తొక్కే వ్యక్తి కూడా ఉన్నాడు. అతడి కుటుంబానికి ఈ అవార్డు అంకితం అని వెల్లడించాడు. రెండు టెస్టుల్లో మెహిదీ 155 పరుగులు, 10 వికెట్ల ప్రదర్శన చేశాడు.

### షాన్‌ను తేవడం ఎందుకు?

## బాబర్‌ను తప్పించడం ఎందుకు



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దేశంలోని ఆటను నాశనం చేసేందుకు కంకణం కట్టుకొన్నట్లు ఉందని మాజీ క్రికెటర్ రషీద్ లతీఫ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బంగ్లాదేశ్ చేతిలో టెస్టు సిరీస్‌ను పాక్ ఓడిపోవడంతో సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితికి పీసీబీ మాజీ ఛైర్మన్ కారణమని లతీఫ్ ఆరోపించారు. జట్టు వాతావరణాన్ని దెబ్బ తీయడంలో మాజీ ఛైర్మన్ జకా అష్రాఫ్ కీలక పాత్ర పోషించారని ఆక్షేపించారు. థాంక్యూ జకా అష్రాఫ్ సాహెబ్ అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నాలుగేళ్ల కిందట ఛైర్మన్‌గా వచ్చిన ఓ పెద్ద మనిషి పాకిస్థాన్ క్రికెట్‌ను సర్వనాశనం చేసేశాడు. టెస్టు కెప్టెన్‌గా షాన్ మసూద్‌ను ఎవరు తెచ్చారు? బాబర్ అజామ్‌ను సారథ్యం నుంచి తప్పించింది ఎవరు? పాకిస్థాన్ జట్టును విభజించిందెవరు? ఈ గందరగోళానికి కారణం అతడే. ఇప్పుడు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు? టీ20, వన్డే జట్టు సారథిగా బాబర్‌ను తీసేసి షహీన్‌ను తీసుకొచ్చారు. కొంతకాలానికే మళ్లీ మార్చేశారు. ఇప్పుడు పాక్ క్రికెట్ పరిస్థితికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? జకా అష్రాఫ్ లేదా సలహాదారుడిగా వ్యవహరించిన మిస్బా ఉల్ హక్‌నా?. ఇష్టం వచ్చినట్లు జట్టును ఎంపిక చేయడం, కెప్టెన్లను నియమించడం.. అదో ఆటగా మారిపోయింది. బాబర్‌తో బలవంతంగా రాజీనామా చేయించారు. అక్కడి నుంచే జట్టు గ్రూప్‌లుగా విడిపోయింది. మీ సొంత ప్రయోజనాల కోసం షాన్‌ను కెప్టెన్‌గా నియమించి వెళ్లారు. ఇప్పుడు మీ జట్టు ముక్కలుగా అయిపోయింది. జట్టుకు తీవ్ర విఘాతం కలిగించిన వారంతా వెళ్లిపోయారు. ఇప్పుడు వారిని ఎలా జవాబుదారులుగా అనుకోగలం? ఛైర్మన్‌గా వారు ఎప్పుడూ గౌరవంగా ప్రవర్తించలేదు. పాక్ కెప్టెన్‌ను పీసీబీ ఛైర్మన్ నియమించకుండా రాజ్యాంగంలో రాసి పెట్టాలి. సెలక్షన్ కమిటీని కూడా ఛైర్మన్ ఒక్కడే ఏర్పాటు చేయకూడదని స్పష్టత ఇవ్వాలి అని లతీఫ్ 'సూచించాడు.

## అప్పుడెన్నో అవహేళనలు.. ఇప్పుడు సంతోషం...



తల్లిదండ్రుల త్యాగం వెలకట్టలేనిది. ఇప్పుడు అంతర్జాతీయ వేదికపై మెరిసిన తెలుగు తేజం దీప్తి జీవాంజీ. సీఎస్ఆర్ కార్యక్రమం లక్ష్య ద్వారా చేయూత అందుకొన్న దీప్తి జీవాంజీ పారిస్ పారాలింపిక్స్‌లో కాంస్యంతో మెరిసింది. జీవాంజీ దీప్తి స్వగ్రామం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామం. తల్లిదండ్రులు యాదగిరి, లక్ష్మి. బిడ్డ విజయం వెనకాల తల్లిదండ్రుల కృషి అపారమైంది. వీరిది నిరుపేద కుటుంబం. దీప్తికి మానసిక వైకల్యం ఉండడంతో పసితనంలో ఆమె కోసం తండ్రి యాదగిరి తల్లడిల్లారు. ఒక దశలో దీప్తి క్రీడల్లో రాణించేందుకు డబ్బులు ఇబ్బంది రాకూడదని యాదగిరి తనకున్న ఎకరం పొలాన్ని అమ్మేశారు. ఇప్పుడు కూడా రోజువారీ పని చేసుకుంటూనే ముందుకుసాగుతున్నారు. తాజాగా దీప్తి పారాలింపిక్స్ పతకం సాధించడంతో ఆనందం వ్యక్తంచేశారు. మా అందరికీ ఇది గొప్ప రోజు. దీప్తి అంతర్జాతీయ వేదికపై మెరవడం ఆనందంగా ఉంది. నేను ఒక్కరోజు కూడా పని చేయకుండా ఉండలేని పరిస్థితి. అప్పుడే మాకు ఆహారం దొరుకుతుంది. దీప్తి పోటీపడిన రోజున కూడా నేను వర్క్‌కు వెళ్లా. ఎలాగైనా ఆమె పతకం గెలిస్తే బాగుంటుందని రోజంతా ఆలోచిస్తూనే ఉన్నా. మా అమ్మాయి పతకం సాధిస్తే స్నేహితులు, బంధువులతో కలిసి సంబరాలు చేసుకోవాలని సహచర డ్రైవర్‌తో చెబుతూ ఉన్నా. ఇప్పుడీ పతకంతో మాకు ఎనలేని సంతోషం కలిగింది అని దీప్తి తండ్రి యాదగిరి వెల్లడించారు. చిన్నప్పటి నుంచి నిశ్శబ్దంగానే ఉండేది: దీప్తి తల్లిఇటీవల ఓ ఛానల్‌తో తన కుమార్తె గురించి మాట్లాడుతూ దీప్తి తల్లి లక్ష్మి భావోద్వేగానికి గురైంది. గ్రామంలోని కొందరు ఆమెను ఎగతాళి చేసినా ఇప్పుడీ స్థాయికి చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆమె పుట్టినప్పుడు చాలా చిన్న తల ఉండేది. ఆమె పెదాలు, ముక్కు కూడా అసాధారణంగా ఉండేవి. దీంతో చిన్నప్పుడు గ్రామంలోని కొందరు పిచ్చిదంటూ పిలిచేవారు. ఆమెను అనాథాశ్రమానికి పంపించమని మా బంధువులు కూడా అన్నారు. ఇప్పుడు ఆమె ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. దేశం గర్వపడేలా చేసింది. దీప్తిని మాకు ప్రత్యేకమైన బహుమతిగా భావిస్తాం. మా ఆయన రోజుకు రూ. 100 నుంచి రూ. 150 మాత్రమే సంపాదించేవారు. దీంతో నేను కూడా కుటుంబపోషణ కోసం పనిచేసేదాన్ని. దీప్తి సోదరి అమూల్య కూడా మాతో వచ్చేది. చిన్నప్పటినుంచి దీప్తి చాలా నిశ్శబ్దంగా ఉండేది. అల్లరి చేయడం చాలా తక్కువ. ఎప్పుడైనా ఇతర పిల్లలు ఆమెను ఎగతాళి చేస్తే ఇంటికి వచ్చి ఏడ్చేది. అప్పుడు ఆమెను సంతోషపెట్టేందుకు పొంగలి అన్నం, చికెన్ చేసి పెట్టేదాన్ని అని లక్ష్మి గుర్తు చేసుకున్నారు.

# అధైర్యపడకండి... మేమున్నాం













ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు తమ వంతు సాయం అందించటానికి హీరో చిరంజీవి ఎప్పుడూ ముందు వరుసలో ఉంటారు. ఈ విషయం పలుసార్లు నిరూపితమైంది. చిరంజీవి ఐ అండ్ బ్లడ్ సెంటర్‌ను స్థాపించి ఇప్పటికే ఎందరికో అండగా నిలిచిన చిరంజీవి.. ప్రజలపై ప్రకృతి కన్నెర్ర చేసినప్పుడల్లా ఇండస్ట్రీ తరపు నుంచి నేనున్నా అంటూ సాయం చేయటానికి ముందుకు వస్తుంటారు. చిరంజీవి తన కుటుంబం తరపు నుంచి కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించటమే కాకుండా, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను ప్రత్యేకంగా కలిసి చెక్‌ను అందించి వచ్చిన సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు మరియు వరదల కారణంగా సంభవించిన విధ్వంసాన్ని చూసి చలించిపోయిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మంత్రి మరియు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ భారీ విరాళం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1 కోటి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1 కోటి విరాళం అందించనున్నారు. అలాగే పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నందున, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వరద ముంపు బారిన పడ్డ 400 పంచాయతీలకు.. ఒక్కో పంచాయతీకి రూ.1 లక్ష చొప్పున మొత్తం రూ.4 కోట్లు విరాళం ఇవ్వాలని నిర్ణయించారు. మొత్తంగా, పవన్ కళ్యాణ్ ఇరు తెలుగు రాష్ట్రాలకు కలిపి వ్యక్తిగతంగా రూ. 6 కోట్ల భారీ మొత్తాన్ని విరాళంగా ప్రకటించారు. అక్కినేని నాగేశ్వరరావు గారు ఆపదలో ఆదుకోవడానికి, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు అండగా నిలవడానికి ఎప్పుడూ ముందుంటారు. వరద బాధితులని ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రుల సహాయ నిధికి చెరో యాభై లక్షల రూపాయలను విరాళంగా అందిస్తున్నాం అన్నారు. సామాజిక సేవలతో పాటు, ఎవరికైనా ఆపద వస్తే ఆపన్నహస్తం అందించే వారి జాబితాలో ముందుంటారు హీరో అల్లు అర్జున్. ఇంతకు ముందు పలు మార్లు తన సహాయంతో మంచి మనసు చాటుకున్న ఈ కథానాయకుడు మరోసారి తన ఉదారతను చూపాడు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరద ముంపులో చిక్కుక్కుని సహాయం కోసం ఎదురుచూస్తున్న వరద బాధితులకు కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అహోర్నిశాలు శ్రమిస్తూ వారిని ఆదుకుంటున్నారు. ఇక వారి వరద వల్ల సర్వం కోల్పోయిన బాధితుల కోసం హీరో అల్లు అర్జున్ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయనిధికి తన వంతు సహాయంగా కోటి రూపాయాల విరాళం అందించడానికి ముందుకు వచ్చారు.

వరద భీభత్సంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఊహించని విధంగా ఆస్తినష్టం జరిగింది. వీరిని ఆదుకోవటానికి రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు కష్టపడుతున్నాయి. ఇప్పుడు ఇలాంటి వారికి తమ వంతు సాయంగా నిలవటానికి తెలుగు చిత్ర పరిశ్రమ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో హీరో రామ్ చరణ్ సైతం తనవంతుగా కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు.

రెబెల్ స్టార్ ప్రభాస్ మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. భారీ వర్షాలు, వరదలతో ఇబ్బందులు పడుతున్న రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు అండగా నిలబడేందుకు ముందుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వరద బాధితుల సహాయార్థం ప్రభాస్ 2 కోట్ల రూపాయల విరాళం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ కు కోటి రూపాయలు, తెలంగాణకు కోటి రూపాయల చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధికి ప్రభాస్ డొనేషన్ ఇచ్చారు. తెలుగు రాష్ట్రాలకే కాదు దేశంలో ఏర్పడే ప్రకృతి విపత్తుల పట్ల స్పందిస్తూ తన వంతు బాధ్యతగా భారీ విరాళాలు ఇస్తుంటారు ప్రభాస్. 50 ఏళ్ల నుంచి నా నట ప్రస్థానం సాగుతూనే ఉంది– వెలుగుతూనే ఉంది. తెలుగు భాష ఆశీస్సులతో, తెలుగుజాతి అభిమాన నీరాజనాలతో పెనవేసుకున్న బంధం ఇది.. ఈ ఋణం తీరనిది. ప్రస్తుతం తెలుగు నేలను వరద ముంచెత్తుతోంది. ఈ విపత్కర పరిస్థితులలో బాధాతప్త హృదయంతో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు., తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు నా బాధ్యతగా బాధిత ప్రజల సహాయార్థం విరాళంగా అందిస్తున్నాను. రెండు రాష్ట్రాలలో మళ్ళీ అతి త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

భారీ వర్షాలు తెలుగు రాష్ట్రాల్ని ముంచెత్తిన సంగతి తెలిసిందే. దీంతో సినీ పరిశ్రమ నుంచి పెద్ద ఎత్తున విరాళాలు అందుతున్నాయి. ఇప్పటికే పలువురు నటులు, నిర్మాతలు విరాళం అందించగా తాజాగా మరింత మంది ముందుకొచ్చారు. దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాతలు ఎస్ . రాధాకృష్ణ, నాగవంశీ 50 లక్షలు విరాళం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ కి 25 లక్షలు, తెలంగా ణకు 25 లక్షలు చొప్పున 50 లక్షలు ముఖ్యమంత్రుల సహాయ నిధికి అందజేస్తున్నట్లు తెలిపారు. వరద బాధితులకు అండగా తనవంతు సాయాన్ని అందించటానికి ఆయన ముందుకు వచ్చారు. భారీ వర్షాల వల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరుగుతోన్న ఆస్తి, ప్రాణ నష్టాలు మమ్మల్ని ఎంతగానో కలచి వేసాయి. ఆ విపత్తు నుంచి తెలుగు ప్రజలు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ మా వంతు సహాయం అందిస్తున్నాం అన్నారు. అలాగే యువ నటుడు సిద్దు జొన్నలగడ్డ కూడా ఆపన్న హస్తం అందించారు. ఒక్కో రాష్ట్రానికి 15 లక్షలు చొప్పున రెండు తెలుగు రాష్ట్రాలకు 30 లక్షలు విరాళం అందించారు. తెలుగు రాష్ట్రాలను వరదలు ముంచెత్తడం బాధాకరం. ప్రజలు పడుతోన్న ఇబ్బంది చూస్తుంటే ఎవరికీ ఇలాంటి పరిస్థితి రాకూడదనిపిస్తుంది. ఈ వరదలు చాలా కుటుంబాలను కష్టాల్లోకి నెట్టేసాయి. ఇలాంటి సమయంలో ఒకరికొకరు తోడుగా ఉండటం ఎంతైనా అవసరం. వరద బాధితులకు నా వంతుగా తెలుగు రాష్ట్రాలకు 30 లక్షలు అందిస్తున్నా. ఇది కొంత మందికి ఏదో రూపంలో ఉపయోగ పడుతుందని ఆశిస్తున్నాను అని అన్నారు.

## ‘The GOAT’ లో నన్ను నేను రిలేట్ చేసుకునే క్యారెక్టర్ చేశాను

దళపతి విజయ్, క్రియేటివ్ డైరెక్టర్ వెంకట్ ప్రభుల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ The GOAT. మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటించింది. ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై లిమిటెడ్‌పై కల్పాతి ఎస్ అఘోరమ్, కల్పాతి ఎస్ గణేష్, కల్పాతి ఎస్ సురేష్ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ పాన్ ఇండియా మూవీ తెలుగు వెర్షన్‌ను గ్రాండ్ గా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్ తో నేషనల్ వైడ్ గా ఈ సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ‘%ఒప్త్రవ +ూాూ%’ సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మీనాక్షి చౌదరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**విజయ్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

విజయ్ గారితో వర్క్ చేయడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్. విజయ్ గారు పాలిటిక్స్ కి ఎంటర్ అయ్యే ముందు చేసిన లాస్ట్ సినిమా ఇది. ఈ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అమేజింగ్ ఎక్స్ పీరియన్స్. సినిమా రిలీజ్ కోసం చాలా ఎక్సయిటింగ్ గా ఎదురుచూస్తున్నాను.

**ఈ ప్రాజెక్ట్ లో ఎలా వచ్చారు ?**

డైరెక్టర్ వెంకట్ ప్రభు గారు ఈ క్యారెక్టర్ కోసం అప్రోచ్ అయ్యారు. లుక్ టెస్ట్ చేసిన తర్వాత క్యారెక్టర్ కి పర్ఫెక్ట్ అని సెలెక్ట్ చేశారు.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది ?**

నాది యంగ్ మోడరన్, కాలేజ్ గోయింగ్ గర్ల్ క్యారెక్టర్. వెరీ ఫన్ అండ్ లవింగ్ గా వుంటుంది. నా పర్శనల్ లైఫ్ లో కూడా రిలేటబుల్ క్యారెక్టర్ ఇది. ఈ సినిమాలో ప్రతి క్యారెక్టర్ కి ఒక లేయర్ వుంటుంది. కథలో నా క్యారెక్టర్ కి చాలా ఇంపార్టెన్స్ వుంటుంది.సినిమా చాలా ఎక్సయిటింగ్ గా వుంటుంది.

**మహేష్ బాబు గారితో వర్క్ చేశారు. ఇప్పుడు విజయ్ గారితో చేశారు. వారి మధ్య ఎలాంటి పోలికలు కనిపించాయి?**

ఈ ఇద్దరితో వర్క్ చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. ఇద్దరూ చాలా క్రమశిక్షణ గల హీరోస్. సెట్స్ లో అందరినీ సమానంగా గౌరవిస్తారు. వారితో వర్క్ చేయడం లైఫ్ టైం ఆపర్చ్యునిటీ.

**గోట్‌లో స్నేహ, లైలా లాంటి సినియర్స్ తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

స్నేహ, లైలా లాంటి సినియర్స్ తో వర్క్ చేయడం గ్రేట్ లెర్నింగ్ ఎక్స్ పీరియన్స్. కెరీర్ బినింగ్ లోనే ఇలాంటి అవకాశం రావడం ఆనందంగా వుంది. అందరూ నన్ను చాలా కేర్ గా చూసుకున్నారు.

**డైరెక్టర్ వెంకట్ ప్రభుగారి గురించి?**

వెంకట్ ప్రభు గారు కూల్ పర్శన్. చిల్ గా వుంటారు. ఆయన ఫిల్మ్ మేకింగ్ యూనిక్ గా వుంటుంది. చాలా సపోర్టివ్ గా వుంటారు. ఆయనతో వర్క్ చేయడం వెరీ న్యూ ఎక్స్ పీరియన్స్.



## ఎన్టీఆర్ ‘దేవర’ నుంచి మూడో పాట



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ ‘దేవర’. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అనేక సంచలనాలను క్రియేట్ చేస్తోంది. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్నఈ చిత్రంలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో అలరించబోతున్నారు. ‘దేవర’ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ‘ఫియర్ సాంగ్..’, ‘చుట్టమల్లె..’ సాంగ్స్ ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్‌ను రాబట్టుకోవటమే కాకుండా సినిమాపై ఉన్న అంచనాలను నెక్ట్స్ రేంజ్‌కు తీసుకెళ్లాయి. సంగీత దర్శకుడు అని రుద్ రవిచందర్ సైతం ట్వీట్స్‌తో అంచనాలను పెంచేస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ చిత్రం నుంచి ‘దావుడి..’ అనే వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఎన్టీఆర్ డాన్స్ గురించి ఆడియెన్స్‌కు ప్రత్యేకంగా చెప్పనక్క ర్లేదు. మరోసారి ఈ పాటలో తారక్ డాన్స్ ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్‌తో అదరగొట్టేశారు. దీంతో ఈ పాట సినిమాపై అంచనాలను నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లింది. అనిరుద్ కంపోజ్ చేసిన ట్యూన్ ప్రతీ ఒక్కరినీ డాన్స్ చేసేలా చేస్తోది. ఇన్‌స్టెంట్ చార్ట్‌బస్టర్‌గా నిలిచిన ఈ పాట మిగిలిన పాటలపై ఎక్స్‌పెక్టేషన్స్‌ను పెంచేసింది.

## అక్టోబర్ 4న ‘రోటి కపడా రొమాన్స్’

‘పెంచుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్’ వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం ‘రోటి కపడా రొమాన్స్’. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, నువ్వేక్ష, ఖుష్బూ చౌదరి, మేఘలేఖ, సోనూ ఠాకూర్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్‌రెడ్డి దర్శకుడు. అక్టోబర్ 4న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ ‘నేటి యువతరంకు నచ్చే అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో యూత్‌ఫుల్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. చిత్రంలోని ప్రతి పాత్ర అందరికి ప్రతి యూత్‌కు కనెక్ట్ అయ్యే విధంగా వుంటుంది. రొమాన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ ఈ చిత్రానికి ప్రధాన బలాలు. తప్పకుండా చిత్రం అందరికి నచ్చు తుందనే నమ్మకం వుంది. ఇటీవల విడుదలైన పాటలకు, ట్రయిలర్‌కు మంచి స్పందన వచ్చింది’ అన్నారు.



## ‘విశ్వం’ చాలా ఎంటర్‌టైనింగ్‌గా వుంటుంది



గోపీచంద్, శ్రీను వైట్ల, టీజీ విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్ ‘విశ్వం’ హైలీ ఎంటర్‌టైనింగ్ టీజర్ విడుదల, అక్టోబర్ 11న థియేట్రికల్ రిలీజ్ డైరెక్టర్ శ్రీను వైట్ల కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లను డీల్ చేయడంలో ఎక్స్‌పర్ట్. ముఖ్యంగా కామెడీని హ్యాండిల్ చేయడంలో దిట్ట. మాచో హీరో గోపీచంద్ తో శ్రీను వైట్ల రూపొందిస్తున్న స్టైలిష్ యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ‘విశ్వం’. ప్రమోషన్స్‌ను కిక్ స్టార్ట్ చేస్తూ మేకర్స్ ఈ సినిమా టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్ నరేష్ వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైయింది. గోపీచంద్, కావ్యా థాపర్ పాత్రల పరిచయం, వారి క్యారెక్టర్స్ లో కామెడీ స్పార్క్ ఆకట్టుకున్నాయి.

## ‘శ్లోక’ ఫస్ట్ లుక్



ప్రముఖ రచయిత, దర్శకుడు జనార్ధనమహర్షి స్వీయ దర్శకత్వంలో సర్వే జనాః సుఖినోభవంతు ఫిలింస్ పతాకంపై జనార్ధనమహర్షి కుమార్తెలు శ్రావణి, శర్వాణిలు నిర్మాతలుగా తెరకెక్కుతున్న సంస్కృత చిత్రం ‘శ్లోక’. హీరోయిన్ రాగిణి ద్వివేది ప్రధానపాత్రలో నటిస్తున్న చిత్రమిది. రుద్రభూమిలోకి (స్మశానంలోకి) వెళ్ళి ప్రకృతి ఆకృతితో మాట్లాడుతూ ఉండే ప్రత్యేకమైన యువతి పాత్రలో ‘శ్లోక’ చిత్రంలో కనిపించనున్నారు రాగిణి. సెప్టెంబర్ 5వ తేది ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మా చిత్రాన్ని సంస్కృత టీచర్స్‌కి అంకితమిస్తున్నాం అన్నారు చిత్ర దర్శకులు మహర్షి. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు జనార్ధనమహర్షి మాట్లాడుతూ ‘ఇప్పటివరకు సినిమాలోని కీలకమైన రుద్రభూమి సన్నివేశాలను బెంగుళూరు, మైసూర్‌లో జరిగిన షెడ్యూల్స్‌లో తెరకెక్కించాం. రాగిణితో పాటు కీలకమైన అనేక సన్నివేశాలను దేశంలోనే పురాతనమైన అనేక స్మశానాలలో షూటింగ్ జరుపుకోవటం జరిగింది. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ స్మశానలలో షూటింగ్ చేయటం జరిగింది. ఈ స్మశానాల ప్రత్యేకత ఏంటో సినిమా చూస్తేనే తెలుస్తుంది. సంస్కృతంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అనేక భారతీయ భాష ల్లో డబ్బింగ్ చేయటం జరుగుతుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044